RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 106 పేజీలు: 08 మంగళవారం30 సెప్టెంబర్2025

# తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా:

## అక్టోబర్ 9న నోటిఫికేషన్...

ప్రజా గొంతుక డెస్క్ దసరా పండుగ వేళ తెలంగాణ ప్రజలకు తీపి కబురు చెప్పింది రాష్ట్ర ఎన్నికల కమిషన్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగిందిమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ పూర్తి వివరాలను ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఏసీ గార్డ్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక తేదీలను వెల్లడించారు.కాగా స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ అక్టోబర్ 9న విడుదల కానుంది. నెల రోజుల పాటు అంటే నవంబర్ 9న ఈ ప్రక్రియ ముగియనుంది. అయితే ఇప్పటి నుండే ఎలక్షన్ కోడ్ అమలు లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల అధికారి ప్రకటించారు.

అక్టోబర్ 23, 27 తేదీల్లో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికల తుది ఫలితాలను నవంబర్ 11న వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.ఇక పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. అక్టోబర్ 31, నవంబర్ 4, నవంబర్ 8 తేదీల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికలు జరిగిన రోజు సాయంత్రమే సర్పంచ్ ఫలితాలు వెల్లడిస్తారు.





# విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు..

ప్రజా గొంతుక డెస్క్ తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. చెన్నైలోని ఈస్ట్ కోస్ట్ రోడ్ లోని నీలన్ కారైలో ఉన్న విజయ్ నివాసంలో బాంబు పెట్టామని కాల్ రావడంతో పోలీసులు హుటాహుటిన బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేశారు.




# ఇది బిహార్ కుర్రాడి శక్తి..

ప్రజా గొంతుక డెస్క్ రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ.11 కోట్లు తీసుకున్నా. ఇది ఈ బిహార్ కుర్రాడి శక్తి" అని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు చేశారు. తాను నిధులను వృత్తిపరమైన ఫీజులతోనే సమకూర్చుకొన్నట్లు వెల్లడించారు. జీఎస్టీ, ఇన్‌కమ్‌ట్యాక్స్ చెల్లించి.. తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చినట్లు వివరించారు. డొల్ల కంపెనీల నుంచి విరాళాలు వస్తున్నాయని ఆరోపించిన వారికి మీడియా ఎదుట గట్టి కౌంటర్ ఇచ్చారు







# జర్నలిస్ట్ ల పాత్ర గొప్పది



ప్రజా గొంతుక డెస్క్ నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో జర్నలిజం వృత్తిలో అమరులైన 18 మంది జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రూ. లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.

# గల్లీ ఎన్నికల్లోనూ పోరాడుతాము



ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు గల్లీ ఎన్నికల్లోనూ పోరాడుతానని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగుర వేస్తామని ఆయన తెలిపారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం29సెప్టెంబర్2025

# 14వ డివిజన్ కొత్తగూడెంలో మహాఅన్న దానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 14వ డివిజన్ కొత్తగూడెంలో సిపిఐ కార్యాలయం ఎదుట శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం అర్బన్ ఖానాపూరం హవేలీ పోలీస్ స్టేషన్ ఎస్సైలు దాట్ల శ్రావణ్ కుమార్,కె.మధు, కార్పొరేటర్ రావూరి కరుణ,ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు హాజరు కావడం జరిగింది. అమ్మవారి మండపంలో పూజా కార్యక్రమాలతో అమ్మవారికి నైవేద్యం అందించి తదనంతరం వేలాదిగా వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహా అన్న ప్రసాదాల వితరణకు దాతలు కొత్తగూడెం ప్రాంత ప్రజల సహాకారంతో నిర్వహించామని గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు కొత్తగూడెం సిపిఐ కార్యాలయం ఎదుట అమ్మవారి ప్రతిష్టాపన చేసి నవరాత్రి ఉత్సవాలతో పాటు గత అనేక సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించటం సంతోషకరమైన విషయమని. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అమ్మవారి ఇచ్చిన ఓ గొప్ప అవకాశం అని ఆ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు, బతుకమ్మ సంబరాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకోవడం వల్ల అమ్మవారి దీవెనలతో పాటు ప్రత్యేక శోభను తీసుకొస్తాయనికొనియాడుతూఅమ్మవారిఆశీస్సులతో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు ఇంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం. కొత్తగూడెం ప్రాంత ప్రజలకు దసర,బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్. యాకూబ్, గడ్డం నాగయ్య,జొనలగడ్డ వెంకటేశ్వర్లు, చాగంటి వెంకటనర్సయ్య,పొట్ట ప్రసాద్, ఎస్ కే మీరా,ముద్ర పోయిన అప్పారావు, బుడిగ వెంకన్న,మాకనబోయిన నాగేశ్వరరావు,ఎస్.కె ఫకీర్, పగడాల వెంకటేశ్వర్లు,చింతకాయల లక్ష్మీనారాయణ,జంగాల రాజు,లక్క రేణుక,అమరారపు వెంకటమ్మ,బుడిగె ఉపేందర్,పగడాల శ్రీనివాసరావు, చింతకా యల హనుమంతరావు, ఎస్కే లాల్ టెంట్,కర్రి కళావతి,రామా నుజం లాలమ్మ,శీతల రమాదేవి, చాగంటివెంకన్నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.











# కోడు కూసింది ఎన్నికల వేడి రాజకీయ పార్టీలలో మొదలైంది.

ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీఅక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలుమూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు

# అక్టోబర్ 9తేది నుండి ఎన్నికల కోడ్ అమలు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్. రాణి కుముదిని వెల్లడి




"తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగరా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్? రాణి కుముదిని సోమవారం ఎన్నికల షెడ్యూల్? విడుదల చేశారు. కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు. ఖరారు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎన్నికల కమిషనర్? షెడ్యూల్? విడుదల చేశారు. అక్టోబర్? 9న నోటిఫికేషన్? వెలువడుతుందని చెప్పారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పంచాయతీ ఎన్నికలు పెడతామని చెప్పారు. 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలురాష్ట్రంలో మొత్తం 565 జెడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు రిజర్వేషన్? ఖరారు చేశారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్?. తెలిపారు. అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని రాణికుముదిని పేర్కొన్నారు. అక్టోబర్ 23న తొలి విడత పోలింగ్, 27న రెండో విడత పోలింగ్ ఉంటుందన్నారు. నవంబర్? 11న వీటి ఫలితాలు ప్రకటించనున్నారు." మూడు విడతల్లో జీపీల ఎన్నికలులిరాష్ట్రంలో 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు ఉన్నాయి. వీటికి మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్? వెల్లడించారు. అక్టోబర్ 30, నవంబర్ 4, 8న సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. పోలింగ్? జరిగిన రోజే ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా అక్టోబర్? 9న నోటిఫికేషన్? వెలువడనుండటంతో అదే రోజు నుంచి ఎన్నికల కోడ్? అమలులోకి రానుంది.

# ప్రధాన మీడియా ప్రెస్క్లబ్‌కి

## అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు..మధిర: నియోజకవర్గ మధిర కేంద్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ప్రధాన పత్రికలు ప్రధాన ఛానల్ తో ఏర్పాటైన ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మధిర డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రెస్ క్లబ్ లో ఏ ఏ ఛానళ్లు ఏ ఏ పత్రికలు ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కమిటీని అడిగారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని ఆయన అభినందించారు. అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు మురళి కోశాధికారి పళ్ళపోతు ప్రసాద్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి దనిశెట్టి శెట్టి శ్రీనివాసరావు మిరియాల శ్రీనివాసరావు రావిరాల శశి కుమార్ ఉపాధ్యక్షులు శ్రీకార సీతారాం రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి లు వేములకొండ రాము, దుబాసి రాజేష్, ఎల్ రాజు, కంచి పోగు గణేష్ ప్రచార కార్యదర్శులు పబ్బతి జగదీష్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, వేముల నవీన్, చల్లా శ్రీనివాసరెడ్డి, కటికల శ్యాము, తలారి రమేష్ కే కిషోర్ బాబు కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్ కోనా నరసింహారావు గద్దల కళ్యాణ్ కోట రాకేష్ కోట వెంకట్ ఇరుగు పుల్లారావు మంద అశోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం .. రావిపాటి.రంగా రెడ్డి

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్(సెప్టెంబర్ 28) సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది అని రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ రావిపాటి రంగారెడ్డి అన్నారు. ఇందులో పాలుపంచుకుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. అనంతరం దమ్మాయిగూడ దత్తోపంత్ శాఖ ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవంలో రావిపాటి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు. సంఘ కార్య శతాబ్ది ఉత్సవంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పూర్తి గణవేష్ తో (యూని ఫామ్) వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. విజయదశమి స్ఫూర్తిని దమ్మాయిగూడ వాసులు కుటుంబంతో సహా పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ మల్కాజ్గిరి భాగ్ ప్రచార ప్రముఖ రామేశ్వర్ సూత్రావే జి విచ్చేశారు 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నది అని సోదాహరణంగా వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రచారక్ రాజు బస్తీ ప్రముఖ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







# సిసి రోడ్డు ప్రారంభించిన కార్పొరేటర్ .దేవేందర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోనిమల్లాపూర్ డివిజన్ నందు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠం వేస్తున్నామని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ కేఎల్ రెడ్డి నగర్ లో 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును సోమవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అవసరమైనచోట సిసి రోడ్లను, అవసరమైన చోట డ్రైనేజీ సిస్టన్ని వేయిస్తున్నామని అన్నారు. కాలనీలను అభివృద్ధి పతంలోకి తీసుకెళ్లడమే దయంగా పనిచేస్తున్నానని అన్నారు. రోడ్డు వేయించినందుకు కేఎల్ రెడ్డి నగర్, అపార్ట్మెంట్ వాసులు వర్షం వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేట్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ రెడ్డి నగర్ కాలనీవాసులు మహేందర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, వెంకటరెడ్డి, అపార్ట్మెంట్ వాసులు శివ గౌడ్, మూర్తి, సంతోష్, శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు మధిర నియోజకవర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను





డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్లు మండలం నారాయణపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు. చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తేడబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు.




# ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన భూమయ్య

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండల ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన బరిగెల భూమయ్య బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్సీ మోర్చా మాజీ ఈ సందర్భంగా ఆయనకు భగవద్గీతను బహుకరించి మండల గ్రామ ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ దసరా పండగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు ప్రతిరోజు భగవద్గీత పఠనం ద్వార మానసిక ప్రశాంతత తో పాటు మానవులు సన్మార్గంలో నడిచే విధంగా ఉపయోగపడుతుందని ఆలోచనలు మార్చుకొని కొత్తకోణములో చూడడానికి భగవద్గీత ఉపకరిస్తుంది అని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంల బైరం నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజ ఏలేటి లింగారెడ్డి మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుల పాల్గొన్నార

# రోడ్లపై చెత్త వేస్తే 8 రోజులు జైలు శిక్ష!



కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్రోడ్డుపై చెత్త వేయడం సర్వసాధారణమే కదా! అని తేలికగా తీసుకుంటున్నారా? అయితే జాగ్రత్త. ఇకపై అలా చేస్తే జరిమానాతో సరిపోదు, ఏకంగా 8 రోజుల పాటు.. జైలు శిక్ష అనుభవించవలసిందే నగరంలో రోడ్లపై చెత్త వేసే వారిపై పోలీసులు, జిహెచ్ఎంసి, మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సంయుక్తంగా కొరడా ఝుళిపిస్తున్నారు.రోడ్లపై చెత్త వేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, జిహెచ్ఎంసి, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులు నిర్ణయించారు.అధికారులు ఈ ప్రత్యేక డ్రైవ్‌కు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పోలీసులు చర్యలు ప్రారంభించారు.రెండు రోజుల వ్యవధిలోనే రోడ్లపై చెత్త వేస్తున్న ఐదుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని పట్టుకోవడానికి సీసీ కెమెరా ఫుటేజీని కీలక ఆధారంగా ఉపయోగించారు. చెత్త ను రోడ్డు పైన వేసిన నిందితులను కోర్టులో హాజరు పరచగా, ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి వారికి తలా వెయ్యి రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, “రోడ్లపై చెత్త వేసేవారిపై సెక్షన్ 70(బి), 66 సీపీ యాక్ట్‌తో పాటు బీఎన్ఎస్ సెక్షన్ 292 కింద కేసులు నమోదు చేస్తున్నాం. కోర్టులో నేరం రుజువైతే చట్ట ప్రకారం 8 రోజుల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అని హెచ్చరించారు. నగరంలో చెత్త ఎక్కువగా వేసే ప్రాంతాలను హాట్‌స్పాట్ లను గుర్తించి, అక్కడ సీసీ కెమెరాల ద్వారా నిఘాను మరింత పటిష్టం చేసినట్లు అధికారులు తెలిపారుకావున దయచేసి ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా మన ఇంట్లోని తడి – పొడి చెత్తను వేరు చేసి ఉదయం వచ్చే చెత్త ఆటో వారికి అందించాలిస్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ కామారెడ్డిసర్వేజనా సుఖీనోభవంతుమీ ప్రజా సేవకుడు గెరిగంటి లక్ష్మీనారాయణ

## తరిగొప్పుల గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు ..పండుగ కనకయ్య



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల గ్రామ ప్రజలకు,తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండుగ కనుకయ్య సద్దుల బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు,ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని,కోరుతూ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలపడం జరిగినది,

# అటవీ శాఖ ఆధ్వర్యంలో వన సర్కాశన్ సమితి సభ్యుల జీవనోపాధి అభివృద్ధికి యూనిట్ లు పంపిణి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం అటవీ శాఖ పరిధిలోని మధిర రేంజ్‌లోని గుంటుపల్లి గోపారం గ్రామ వన సర్కాశన్ సమితి సభ్యుల జీవనోపాధి మరియు సామాజిక–ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఈ ప్రక్రియలో వివిధ జీవనోపాధి యూనిట్లు మరియు పరికరాలు పంపిణీ చేయబడ్డాయి.ముఖ్య వివరాలు...లబ్ధిదారుల సంఖ్య: 234 మంది సభ్యులుమొత్తం యూనిట్లు: 155వితరణ చేయబడిన యంత్రాలు మరియు పరికరాలు.పవర్ టిల్లర్లు 115 యూనిట్లురోటేవేటర్లు – 10 యూనిట్లుట్రాక్టర్ కల్టివేటర్లు – 11 యూనిట్లు ఇతర జీవనోపాధి పరికరాలు – టెంట్ హౌస్ ఫోటో స్టూడియో ఇనుప కేంద్రీకరణ యూనిట్లు పేపర్ ప్లేట్ల యంత్రం టైలరింగ్ యంత్రాలు, మినీ ఆయిల్ యంత్రం మొదలైనవి. గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ....“అటవీ సంరక్షణ కమిటీలు అటవీ సంరక్షణలో మాత్రమే కాకుండా గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పథకాలు సభ్య కుటుంబాల ఆర్థిక సాధికారతకు వీలు కల్పిస్తాయి. ప్రకృతి పరిరక్షణతో పాటు సమాజం యొక్క సమగ్ర అభివృద్ధికి అటవీ సంరక్షణ కమిటీలు దోహదపడుతున్నాయి.”జిల్లా అటవీ అధికారి, ఖమ్మం (డి యఫ్ ఓ)అటవీ సంరక్షణ కమిటీల అభివృద్ధికి అటవీ శాఖ క్రమపద్ధతిలో పనిచేస్తోంది. ప్రతి సభ్యుడి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మా సిబ్బంది వివరణాత్మక ప్రణాళికలను రూపొందించారు. మరియు గ్రామీణ యువత మరియు మహిళలకు జీవనోపాధి యూనిట్లను అందిస్తున్నారు. ఈ పథకాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వావలంబనను అందిస్తాయి మరియు అటవీ సంరక్షణలో మరింత భాగస్వామ్యాన్ని తెస్తాయి, ”అని ఆయన అన్నారు.ముఖ్య లక్షణాలుఅటవీ ఆధారిత కుటుంబాల ఆర్థిక స్వావలంబనవ్యవసాయం మరియు చిన్న వ్యాపారాలకు అవసరమైన పరికరాల పంపిణీ అటవీ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ సమన్వయం అటవీ శాఖ ప్రయత్నాల ఫలితంగా గ్రామీణ కుటుంబాల స్థిరమైన అభివృద్ధి ఈ సందర్భంగా అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు అటవీ శాఖ మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ ఆర్ ఓ బి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ యఫ్ ఆర్ ఓ వెంకటలక్ష్మి ఎఫ్ ఎస్ ఓ ఎస్ ఓ ఎస్ సురేష్ పకీరయ్య యఫ్ బి ఓ ఎస్ రాజేందర్ విజయ్ లలిత లింగేష్ రమేష్ మరియు సత్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి నిందితులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో, జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్ స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి, వెతికే క్రమంలో నిందితులను పట్టుకొని సోమవారం రిమాండ్ కు తరలించడం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంకు చెందిన ఫిర్యాదుదారుడు ఎదురుగట్ల రాజం,తండ్రి నర్సయ్య వయస్సు 65, సం 2025 సెప్టెంబర్ 27 న సాయంత్రం సమయంలో రేచపల్లి గ్రామంలోని తన పశువుల కొట్టం దగ్గరకు వెళ్ళగా, సమయం దాదాపు సాయంత్రం 7.15 గంటలకు ఫిర్యాదుదారుడి కొడుకు అయిన మృతుడు ఎదురుగట్ల సతీష్ తండ్రి రాజం.వయస్సు 30 సం, రేచపల్లి గ్రామం తన ఇంటిలో పడుకొని ఉండగా నిందితులు గత 20 రోజుల క్రితం మృతుడు ఇన్స్టాగ్రామ్ లో నిందితుల యొక్క కుటుంబ సభ్యురాలు అయిన ఎదురుగట్ల విజయ మృతుడు కలిసి దిగిన ఒక ఫోటోను పోస్ట్ చేసి, తాను నా లవర్ అని, వేరే ఎవ్వరు కూడా. తనను పెళ్లి చేస్కోవద్దు అంటూ కామెంట్ వ్రాసి పోస్ట్ చేశాడు అట్టి విషయం మనసులో పెట్టుకొని ఎలాగైనా మృతుడు సతీష్ ను చంపాలనే ఉద్దేశ్యం తో తన ఇంటి లోపలికి వెళ్ళి బయటకు గుంజుకొని వచ్చి మృతుడి మీద కారం పొడి చల్లి, కర్రలతో విచకణారహితం గా తల మీద కొట్టగా మృతుడు తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. నేరం చేసిన ఆనంతరం అక్కడి నుండి పారిపోయారు ఇట్టి విషయం లో మృతుడి తండ్రి ఎదురుగట్ల రాజం ఇచ్చిన పిర్యాదు మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో సి ఆర్ నెంబర్ 128/2025, యు/ సెక్షన్ . 333, 103(1) ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ 2025 సెప్టెంబర్ 29 రోజున సమయం సుమారు ఉదయం 10.00 గంటలకు రేచపల్లి గ్రామ టి–జంకన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమములో నిందితులను పట్టుకున్నారు నిందితుడి వివరాలు నాథరి వినంజి , తండ్రి భూమయ్య 22 సం నాథరి శాంత , భర్త భూమయ్య 50 సం నాథరి జల శనిగరపు జల భర్త అశోక్ 30 సం నిందితుల పట్టుకొని వారి వద్ద నుండిరక్తం మరకలు గల దుస్తులు, రక్తం మరకలు గల కర్తలు, వివో కంపెనీ మొబైల్ ఫోన్ పై కేసును త్వరిత గతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, సారంగాపూర్ ఎస్సై గీతాను, స్పెషల్ టీమ్ ను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?




ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 29/ కొత్తగూడెం : (ఆగ్రహ జ్వాలలు) జిల్లాలోని చుంచుపల్లి మండలం, రామవరం మాతా శిశు కేంద్రం ( ఎం సి హెచ్) ప్రధాన రహదారిపై నెలకొన్న భయంకరమైన అంధకారం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. రోగుల ప్రాణాలతో ముడిపడిన అత్యవసర సేవలు అందించే ఆసుపత్రి రోడ్డే నెల రోజులుగా ఘోరమైన చీకట్లో మగ్గుతున్నా, దీనిని చక్కదిద్దాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని, అభద్రతా భావాన్ని కలిగిస్తోంది! ఎం సి హెచ్ రోడ్డు కాదు, అది మృత్యుకూపం!రాత్రి సమయాల్లో ఆసుపత్రి ప్రధాన రహదారిపై ఏమాత్రం వెలుగు లేకపోవడంతో, ఆసుపత్రి అక్కడ అసలు ఉందా లేదా అనే భ్రమ కలుగుతోంది. చివరకు ఆసుపత్రిని సూచించే బోర్డు కూడా చీకట్లో మాయమవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. కొత్తగా వచ్చే గర్భిణులు, అత్యవసర చికిత్స అవసరమైన శిశువుల తల్లిదండ్రులు దారి తెలియక గమ్యం చేరేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ అంధకారం కేవలం అసౌకర్యం మాత్రమే కాదు, నిస్సందేహంగా ప్రాణాలకు ముప్పు. చీకటి కారణంగా పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు ఎక్కడ గుంతల్లో పడతారో, ఏ ప్రమాదానికి గురవుతారోనని భయం వెంటాడుతోంది. డెలివరీ కోసం, లేదా పిల్లలకు అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి వెళ్లాలంటేనే పేషెంట్లు వెనుకాడే దుస్థితి ఈ “ఆదివాసీ జిల్లా”లో నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క నిమిషం ఆలస్యమైనా పెను ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉన్నా, రోడ్డుపై చీకటి వల్ల ఆలస్యం అవుతుందన్న ఆందోళన రోగుల కుటుంబ సభ్యులను పట్టి పీడిస్తోంది.ఎవరు బాధ్యత వహించాలి?గత నెల రోజులుగా ఇంత దుర్భరమైన పరిస్థితి ఉన్నా ఎవరు పట్టించుకోవడం లేదు? ప్రజల ప్రాణాలను గాలికి వదిలేసి, ఇంత నిర్లక్ష్యం వహించడానికి ఈ అధికారులు ఏ మేరకు సాహసిస్తున్నారు? ఇది కేవలం విద్యుత్ దీపాల సమస్య కాదు, జిల్లా ఆరోగ్య వ్యవస్థపై మరియు పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయే పరిస్థితి.ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు కళ్లు తెరవాలి! మాతా శిశు కేంద్రం అంటే రేపటి తరానికి ప్రాణం పోసే చోటు. అలాంటి కీలకమైన ఆసుపత్రికి వెళ్లే మార్గాన్ని చీకట్లో ఉంచడం అంటే, ప్రజల పట్ల కనీస గౌరవం లేదని స్పష్టమవుతోంది. తక్షణమే ఈ రహదారిపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, దారి కనిపించే విధంగా పరిస్థితిని చక్కదిద్దాలి. ప్రజలు కోరుకుంటున్నారు.అధికారి వివరణమాత శిశు ప్రధాన రహదారి అంధకారంపై ఆసుపత్రి సూపర్డెంట్ రాధ రామ్మోహన్ రావును వివరణ కోరగా ఈ సమస్యను మున్సిపాలిటీ అధికారులకు తెలియజేశాము వారు ఒక్కసారి వచ్చి రిపేర్ చేశారు కానీ తిరిగి అదే పరిస్థితి కొనసాగుతుందని అని తిరిగి వారికి ప్రధాన రహదారిపై ఉన్న చీకటి సమస్యను త్వరలోనే పరిష్కారం అవుతుందని తెలియజేశారు.

## సింగరేణి సఫాయి కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 29/ కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘స్వచ్ఛతా హి సేవా’ కార్యక్రమంలో భాగంగా, ‘సఫాయి సురక్ష శివిర్స్’ నినాదంతో కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఈ రోజు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఘనంగా ప్రారంభమైంది.భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జల శక్తి మంత్రిత్వ శాఖ, మరియు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు, అలాగే ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ మరియు డైరెక్టర్ (పా) గౌతం పోత్రు, ఐఏఎస్ సూచనల మేరకు ఈ శిబిరం ఏర్పాటు చేశారు.కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాలలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు సఫాయి కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు.కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి. (సెప్టెంబర్ 29, 2025) (సెప్టెంబర్ 30, 2025).ఈ సందర్భంగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ఆర్. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు సింగరేణి వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు (29.09.2025) ప్రత్యేక వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించామని, అలాగే (30.09.2025) కూడా ఈ ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చే కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా సఫాయి కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. వైద్య పరీక్షల కోసం వచ్చే వారు రక్త పరీక్షల నిమిత్తం ఉదయం 8:00 గంటలలోపు ఆసుపత్రికి చేరుకోవాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం30 సెప్టెంబర్2025



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సత్యనారాయణ, కుర్ర మనిశేఖర్ గౌడ్,మాధగుంట లక్ష్మి లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద లక్ష రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, బైరి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, మహేందర్ రెడ్డి, మక్బూల్ బాయ్, మణికంఠ, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయాలన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లోని సర్వేనెంబర్ 307 లో గతవారం ప్రభుత్వ భూములు లో అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారు అని చెప్పి హైడ్రాధికారులు ఇండ్లను కూల్చివేయడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలే నష్టపోయారని కావున వాళ్లకు తగిన న్యాయం చేయాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో భారీగా ప్రభుత్వ భూములు కబ్జాలు జరిగాయని దానికి అప్పటి నాయకులు, ప్రభుత్వ అధికారులు అందరూ సహకరించడం వల్ల ప్రజలు కూడా తక్కువ ఖర్చుతో ఇంటి స్థలాలు దొరుకుతున్నాయని ఆశించి ఆ స్థలాలనుకొని అక్కడ నిర్మాణాలు చేపట్టారని అప్పుడు కూల్చకుండా తాత్సారం చేసి ప్రజలు తమ కష్టార్జితం మొత్తం అక్కడ కూడబెట్టి నివసిస్తుంటే ఇప్పుడు అవి అక్రమ నిర్మాణాలని కూల్చివేయడం వల్ల వారికి తీవ్ర నష్టం కలిగిందని కాబట్టి ప్రభుత్వమే ఆ బాధితులను గుర్తించి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు లేక డబల్ బెడ్ రూమ్ లాంటి వి ఇచ్చే ఆదుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, ఇమామ్, వంశీలు పాల్గొన్నారు.



# దివిస్ వారి సహకారంతో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగరం కొత్తపేట కాలనీ లో దివిస్ వారి సహకారంతో (అంచనా వ్యయం రూ. 536000/- లతో) ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్ రాంరెడ్డి మరియు దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ గుత్తా శ్రీధర్ రెడ్డి, మారుపాక నర్సింహ గౌడ్, కొసనమ రాంరెడ్డి ,బొంగు మల్లేష్ ,మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ ,మారుపాక సతాయ్య, మారుపాక స్వామి,మారుపాక జంగయ్య, కొండాపురం గణేష్, దొనకొండ నర్సింహ, బండమీద వెంకటేష్,నల్ల గణేష్, కోతి శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, పోలేపల్లి ముత్తయ్య, బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య,మారుపక గణేష్, పెద్దగొని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలుచట్టఎల్లయ్య



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చట్ట ఎల్లయ్య ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు బుధవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# మల్లాపూర్ ,నాచారం డివిజన్ ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు .. మంచినీళ్లచిరంజీవి



ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ ,నాచారండివిజన్ లోనీ దుర్గ నగర్ కు చెందిన సీనియర్ మాల మహానాడు నాయకుడు పాత్రికేయులు,శ్రీ సాయి ట్రావెల్ యజమాని,మంచినీళ్ల చిరంజీవి దుర్గా నగర్ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ దసరాశుభాకాంక్షలు తెలియ చేయడం జరిగినది. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ మన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహిళ మణులు ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆ గౌరమ్మ దీవెనలు మీకు మీ కుటుంబానికి మంచి జరిగేలా దీవించాలని మీరు మీ ఉన్నతి మరింత ఎదగాలని,కోరుతూ దుర్గ నగర్ ప్రజలకు మహిళలకుసద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# ఐదు అంగుళాల బతుకమ్మ అక్కకు అంకిత మిచ్చిన రామరాజు



గజ్వేల్ సెప్టెంబర్ 29 ( ప్రజా గొంతుక )సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అరచేతిలో ఐదు అంగుళాల అతిచిన్న బతుకమ్మను అద్భుతంగా రూపొందించి సోమవారం నాడు ఆవిష్కరించి అందరిని ఆకట్టుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నా తోబుట్టువు మా అక్క సంధ్యారానికి నేను రూపొందించిన ఈ బతుకమ్మను అంకితం ఇస్తున్నానన్నాడు.తను లేకపోయినా తన చిన్ననాటి బతుకమ్మ జ్ఞాపకాలు మనసులో ఇప్పటికి పదిలంగా ఉన్నాయని అక్కను గుర్తుకు చేసుకున్నాడు.

# అమ్మవారి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి.



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధిశ్రీ దేవి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మల్లాపూర్ డివిజన్లో పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ లోని శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి అమ్మవారికి, సూర్య నగర్ రోడ్ నెంబర్ వన్ లో ఏర్పాటుచేసిన అమ్మవారికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ దేవి అమ్మవారి యొక్క కృప కటాక్షాలు మన అందరిపై ఉండాలని మనందరి బాగోగులు మనందరం మరింత అభివృద్ధిలోకి ఎదగాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నాను అని అన్నారు.అనంతరం కమిటీ సభ్యులతో కలిసి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిఅన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్బం మండపాలు సందర్షణ



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొని 129 సూరారం తర్వాత డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,నార్లకంటి ప్రతాప్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,కూన మహేష్ గౌడ్,శ్రవణ్,శివ,హేమంత్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం మల్లాపూర్ డివిజన్ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు .. మంచినీళ్లచిరంజీవి



ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ లోనీ దుర్గ నగర్ కు చెందిన సీనియర్ నాయకుడు, పాత్రికేయులు ,శ్రీ సాయి ట్రావెల్స్ యజమాని మంచినీళ్ల చిరంజీవి దుర్గా నగర్ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ దసరా శు భాకాంక్షలు తెలియ చేయడం జరిగినది. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగాప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ మన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహిళ మణులు ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆ గౌరమ్మ దీవెనలు మీకు మీ కుటుంబానికి మంచి జరిగేలా దీవించాలని మీరు మీ ఉన్నతి మరింత ఎదగాలని,కోరుతూ దుర్గ నగర్ ప్రజలకు మహిళలకుసద్దుల బతుకమ్మ, దసరా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు

# అమ్మవారి మండపం వద్ద అక్షరాభ్యాస కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్ల శివాలయం గుడిలో అమ్మవారి మండపం వద్ద సరస్వతి దేవి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సరస్వతి దేవి అవతారం కాబట్టి అమ్మవారి మండపంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించబడింది.ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆలయ పూజారి మరియు భక్తులు ఈరస వడ్ల రాము దంపతులు ముదిగొండ సతీష్ దంపతులు తోటపల్లి వంశీ దంపతులు పాల్గొని వారి యొక్క పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# చిన్నారులకు కూచిపూడి భరత నాట్యం నేర్పించాలి



చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద యూనివర్సల్ కిడ్స్ ఫ్రీ స్కూల్ నాట్యరాజన్ డ్యాన్స్ అకాడమీ వారి సహకారంతో చిన్నారులతో సాంప్రదాయ కలలైన కూచిపూడి మరియు భరతనాట్యం చిన్నారులు చక్కగా ప్రదర్శన చేసి భక్తులని అదరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా హాజరయ్యారు. కౌన్సిలర్ శైలజ భాస్కర్ గుప్తా మాట్లాడుతూ చిన్నారులకు సినిమా డ్యాన్సులు కాకుండా ఇలాంటి సాంప్రదాయ కూచిపూడి భరతనాట్యం నేర్పించాలని అన్నారు.అలాగే దుర్గామాత మండపాల వద్ద సినిమా పాటలు కాకుండా భక్తి గీతాలు వెయ్యాలని అన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ పెద్దలు భీమిడి మోహన్ రెడ్డి కాసోజు గోవర్ధన చారి హనుమాన్ యూత్ అధ్యక్షులు శ్యామల సత్యనారాయణ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు తడక అమర్ కాసోజు మధు యోగి శ్రీకాంత్ కిరణ్ ఓర్సు రాజు నాట్యరాజన్ డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు సంధ్య చేత నృత్యాలు చేశారు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిసి 42శాతం రిజర్వేషన్లు (ఏబిసిడి )వర్గీకరణ చేయాలి

ఫైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రజక వృత్తిదారుల చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్)



చౌటుప్పల్ రజక సంఘం జనరల్ బాడీ సమావేశం సామకూర యాదయ్య అధ్యక్షతను మార్కెట్ యార్డ్ నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో 42 శాతం లో ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టి బీసీలు అన్ని కులాలకు సమానంగా అందించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. 120 కులాలు ఉన్నటువంటి బీసీ లోపట కేవలం నాలుగైదు కులాలు మాత్రమే స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు పొందుతున్నాయని మిగిలిన కులాలకు కనీసం గ్రామపంచాయతీ మెట్లు కూడా ఎక్కలేని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్లలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. రజకుల పైన పెద్ద ఎత్తున జరుగుతున్న కుల వివక్షత దాడులు, దౌర్జన్యాలు అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి, జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్,కానుగు బాలరాజు,సామకూర యాదయ్య, మలిగే ధశరథ,మలిగే నరసింహ, బాలకృష్ణ, మెలిగే జంగయ్య, బాతారాజు వెంకటేశం, గరిశే నరసింహ, ఐతారాజు లక్ష్మయ్య,సారయ్య, కానుగు శివ మలిగే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ 25 వార్డులో ఘనంగా మహా చండి హెూమం ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ అన్నారు. జిల్లా కేంద్రంలోని 25 వార్డులో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద సోమవారం మహా చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీ హెూమం అనేది పవిత్రమైన శక్తివంతమైన హెూమం అని, జీవితంలో అడ్డంకులు తొలగడానికి శత్రువులపై విజయం సాధించడానికి కోరికలు నెరవేరడానికి శుభప్రదమైందని అన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి సురేష్, పెండ్యాల మణి కుమార్, నేతి వేణు, శ్రీ రామదాసు ప్రశాంత్, శబరీ, మహేష్, సాయి,నరేష్, పవన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# వితంతు వృద్ధాప్య పిన్షన్లు ఇంకా ఎన్నాళ్ళు ఎదురు చూపులు

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండలం స్థానిక బీజేపీ నాయకులు మండల పరిధిలోని గదిరియల్. నంచర్ల. చౌదర్పల్లితాండ గ్రామస్థులతో కలిసి బీజేపీ నాయకులు సోమవారం ప్రజావానిలో నూతన వితంతు. వృధాప్య. పెన్షన్స్ కోసం కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. మహమ్మదాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మూస నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం వృద్దులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. వృద్దులకు 4.వేల రూపాయలు ఇంకా ఎప్పుడు ఇస్తారు..ఇంటి పెద్దను కోల్పోయిన మహిళలు వారికీ వితంతు. పెన్షన్స్ రాక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చినా హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా నాయకులు కురువ కృష్ణ. కాశినాథ్. చంద్రుడు. బాలరాజు. గొల్ల సుజాత. శీలం అంజిలమ్మ. వెంకటమ్మ. మహిళలు తదితరులు పాల్గొన్నారు

# టీ.జే.ఎం.యు.ఉమ్మడి జిల్లా అధ్యక్ష.కార్యదర్శులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, టీ.జే.ఎం.యు జిల్లా ఆఫీసు నందు నూతన నూతనంగా నియమించబడిన,అధ్యక్ష కార్యదర్శులను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించిన,టీజేఎంయు మండల అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్,పాల్గొని మాట్లాడుతూ,తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ బలోపేతానికి, నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర కమిటీ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు,రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్,కి మరియు స్టేట్ జాయింట్ సెక్రెటరీ,సతీష్ కి,స్టేట్ జెనరల్ సెక్రటరీ సురేష్ యాదవ్ కి,తెలంగాణ స్టేట్ ఈసీ. మెంబర్ ప్రవీణ్,కి ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో టీ.జే.ఎం.యు యూనియన్ ని బలోపేతం చేయడానికి నా వంతు కృషిగా,ప్రతి మండల కేంద్రంలోని,మండల అధ్యక్షులు కార్యదర్శిలతో సంప్రదించి, ఎక్కువమందిని సభ్యులు చేర్పించడంలో నా వంతు, బాధ్యతగా పనిచేస్తానని, జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా, జర్నలిస్టుల సమస్యల సాధనకై, వారి సమస్యల పరిష్కారానికి,శక్తి వంచన లేకుండా పనిచేస్తానని,వారికి వచ్చే బెనిఫిట్స్, జర్నలిస్టులకు చేర్చే వరకు, అవి అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, బస్సు పాసులు,ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లులు,అదేవిధంగా జర్నలిస్టులపై దాడులపై,జర్నలిస్టులో పై అక్రమ కేసులను, ఎత్తి వేసే వరకు నా వంతు బాధ్యతగా పనిచేస్తానని, రాష్ట్ర నాయకత్వం ఏ పిలుపునిచ్చిన,వారి సూచన మేరకు పనిచేస్తానని,ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను,ఈ కార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి,వెంకటేశ్వర్లు,కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు,అపర్ణ, చుంచుపల్లి మండల అధ్యక్షులు,అరుణ్ తేజ, కొత్తగూడెం మండల అధ్యక్షులు, బానోత్ రామ్ నాయక్,చంద్రుగొండ మండల అధ్యక్షులు,లక్ష్మణ్ నాయక్, జూలూరుపాడు మండల కార్యదర్శి, మార్కు,టీ.జే.ఎం.యు కమిటీ మెంబర్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 29 సెప్టెంబర్ 2025.




సద్దుల బతుకమ్మ బతుకమ్మ పండుగలో చివరి రోజు. ఈ రోజున మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పెద్ద పళ్ళెంలో పేర్చి, పూజలు చేసి, ఆటపాటలతో గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ పండుగతో బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి. "సద్దులు" అంటే నైవేద్యంగా పెట్టే ధాన్యాలు, పప్పులు. అందుకే ఈ రోజును సద్దుల బతుకమ్మ అంటారు. సద్దుల బతుకమ్మ విశిష్టత పండుగ ముగింపు: ఇది 9 రోజుల బతుకమ్మ ఉత్సవాల ముగింపు రోజు.ఆరాధన: మహిళలు గౌరమ్మను ఆరాధిస్తారు.సమూహ జీవనం: ఇది సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబిస్తుంది.నైవేద్యాలు: బతుకమ్మకు వివిధ రకాల ధాన్యాలు, పప్పులు, బెల్లంతో చేసిన "సద్దులు" నివేదన చేస్తారు.ఇతర వివరాలుతోరణాలు: బతుకమ్మకు రంగురంగుల పూలు, గునుగు పూలు, తంగేడు, గుమ్మడి ఆకులు ఉపయోగిస్తారు.కుల, మత , జాతి, వర్ణ , వర్గ బేధాలు లేకుండా అందరూ కలిసి సంతోషంగా, ఆహ్లాదంగా జరుపుకునే పండుగ.

# డాక్టరేట్ సాధించిన హర్షవర్ధనాచార్యులు

ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న హర్షవర్ధనాచార్యులు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్)




చౌటుప్పల్ లోని దివిస్ లాబరేటరీస్ ఉద్యోగి గుంటూరు హర్షవర్ధనాచార్యులు డాక్టరేట్ సాధించారు.భారత ప్రభుత్వ ఆమోదం పొందిన ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ గౌరవ డాక్టరేట్ ను ఢిల్లీలో నిర్వహించిన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ ఆర్గానిక్ చదివిన హర్షవర్ధనాచార్యులు గత ఎనిమిది సంవత్సరాలుగా దివీస్ లేబరేటరీస్ లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఇతను జ్యోతిష్య శాస్త్రంలో డిప్లమా పూర్తి చేసి గత ఐదు సంవత్సరాలుగా ఆస్ట్రాలజీలో సేవలందిస్తున్నారు. ఇతని ప్రతిభను గుర్తించి గౌరవ డాక్టరేట్కు ఎంపిక చేశారు. తనకు గౌరవ డాక్టరేట్ అందించినందుకు హర్షవర్ధనాచార్యులు ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషిచేద్దాం

మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కచ్చెల రంగారెడ్డి ప్రజా గొంతుక సెప్టెంబర్ 29 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి:జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు.ములకలపల్లిమండల పరిధిలో మొగరాలగుప్ప గ్రామాల లో జరిగిన సధస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు.మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు.కుల అణచివేతతో పాటు దోపిడీ,పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు.కులాలను,మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని,దీనివలన నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు.కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రపంచం లోని మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినపుడు,బానిసలు ఎటువంటి పరిస్థితులలో కూడ స్వాతంత్రులుగా గాని యజమానులుగా కానీ కావడానికివీలు లేదనే శాశ్వత నిషేదాలు లేవుఅని అన్నారు.కాబట్టి వర్ణాల మధ్య కానీ కులాల మధ్య కానీ ఉన్న తేడాలు బద్దలు కాలేదు అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రతిపాదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో విజయవంతంగా మనమందరం శక్తిమేరకు కొనసాగించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,అమర్లపూడి రాము జిల్లా నాయకులు పోతుగండి లక్ష్మణ్,సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మండల నాయకులు కోర్స గణపతి,నాకిరిగంటి నాగేశ్వరావు,సత్రబోయిన వెంకటేశ్వర్లు,యర్రగొర్ల రామారావు,ఓరుగంటి శ్రీను,బండారు నాగేంద్రబాబు,పద్దం లక్ష్మణరావు,వెల్కమ్ చలమన్న మరియు కల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 29 )



మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు.అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం29సెప్టెంబర్2025

# ముగ్గురు మంత్రులు ఉండి రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వరా ?




భద్రాచలం- వాజేడు ప్రధాన రహదారి నిర్మాణానికై సిపిఎం పాదయాత్ర ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి భద్రాచలం - వాజేడు ప్రధాన రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం వారి బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఇసుక లారీల వల్ల ధ్వంసమైన భద్రాచలం- వాజేడు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దుమ్ముగూడెం మండలం ములకపాడు నుండి భద్రాచలం వరకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాదయాత్రను సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్ జెండా ఊపి ప్రారంభించగా, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంపూర్ణ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్రకు నాయకత్వం వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ ప్రజాప్రతినిధులకు చలనం లేకుండా పోయిందని, నియోజకవర్గం మీద మాటల్లో ప్రేమ వలకబోస్తూ నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపుతున్నారని విమర్శించారు. స్వప్రయోజనాల కోసం పార్టీ మారుతూ అభివృద్ధి కోసం నియోజకవర్గ రోడ్ల కోసం పార్టీ మారినట్టుగా స్థానిక ఎమ్మెల్యే బిల్డప్పులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు కోల్పోయారని ప్రభుత్వం నిధులు కేటాయించాలంటే ఇంకా ఎంత మంది ప్రాణాలు బలి తీసుకుంటారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సిపిఎం నిర్వహించిన ఈ పాదయాత్రకు ప్రధాన రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభించింది మద్దతు తెలియజేయటానికి వచ్చిన వివిధ గ్రామాల రైతులు సామాన్య ప్రజానీకం 40 ఏళ్ల భద్రాచలం రాజకీయ చరిత్రలో ఒక రోడ్డు కోసం పాదయాత్ర నిర్వహించడం అనేటువంటిది ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనంగా ప్రజల అభివర్ణించారు. పాదయాత్రకు సిపిఐ దుమ్ముగూడెం మండల కమిటీ,బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ గారి నాయకత్వంలో కమిటీ నాయకత్వంలోసంపూర్ణ మద్దతును ప్రకటించింది. బిఆర్ఎస్ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకత్వం పాదయాత్ర వద్దకు వచ్చి సంఘీభావాన్ని తెలియజేశారు అలాగే సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు వారి నాయకత్వంతో హాజరై మద్దతు ప్రకటించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు సాధించేంతవరకు సిపిఎం తన పోరాటాన్ని యధావిధిగా కొనసాగిస్తుందని నాయకులు ప్రకటించారు. సీతారాంపురం గ్రామంలో స్థానిక రైతులు నాయకత్వంలో పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. లక్ష్మీనగరం, బుర్ర వేముల, రేగుబల్లి, నర్సాపురం, తూరుబాక గ్రామ ప్రజలు పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. వీరందరికీ పాదయాత్ర బృందం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ పాదయాత్రకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు %బాజీ% రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య కే బ్రహ్మాచారి ఎంబి నర్సారెడ్డి రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ మర్మం చంద్రయ్య కొరసా చిలకమ్మ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు తదితరులు నాయకత్వం వహించారు యాత్రలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ దుమ్ముగూడెం మండల నాయకులు యలమంచి శ్రీను బొల్లి సూర్యచంద్రరావు సరియం కోటేశ్వరరావు చర్ల మండల నాయకులు పొడుపుగంటి సమ్మక్క బందెల చంటి శ్యామల చంద్రం దుమ్ముగూడెం మండల నాయకులు కొమరం చంటి పూజారి సత్యనారాయణ తెల్లం ధర్మయ్య సమ్మక్క తదితరులతోపాటు సాధారణ ప్రజలు సిపిఎం కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.



# భూమిని నమ్ముకున్న రైతు పై... కవిత...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29( ప్రజా గొంతుక):

భూమిని నమ్ముకున్న రైతన్న... దేశానికి అన్నం పెట్టే మా ధరణితల్లి ...
భూమి పుడమి తల్లిగా మారి
మా ఆకలి దప్పులు చెమటోడ్చి తీర్చే మా రైతన్న
భూమి.సాలు అందాలను, నీటి జలపాతాల అందాలు సముద్ర తీర అలల వలె ఎగసిపడుతుంటాయి
సాలు..సాలు..ప్రవాహమై
భూమి పులకించిపోతుంది..

దేశానికే వెన్నముక్కగా.. మారిన
మనిషి భూమి యొక్క.. ఆవశ్యకత తెలుపుతూ...
నువ్వు తల్లికడుపులో మొలకలై పుట్టి.. ధన్య రాశులుగా.. విరబూసిన పంటలు
రైతన్నకు ..ఆదారంభూమి
.. సమస్త జీవులకు ప్రాణం భూమి
నీరు మనకు ఎంతో పదిలిం..
నిర్లక్ష్యం చేస్తే ... భూతల్లి ఉగ్రరూపంమై.. విలయతాండవం చేస్తుంది
..అనునిత్యం భూమిని నమ్ముకొని
ఆకలి తీర్చే
ఓ తల్లీ... భూ తల్లి భూమి ముత్రికలను.. పెంచి భూ పంట పొలాలకు కొంగు బంగారమైన
మా జీవజాలం "మా తల్లి భూతల్లి" జై రైతన్న...జై కిసాన్...

మీ...కవితా రచన:-బంట్రోతు రామాంజనేయులు ఎం ఏ, బి. ఇడ్, ఎంఏ తెలుగు లిటరేచర్, ఎమ్మెస్డబ్ల్యూ,సద్దలోనిపల్లి(గ్రామం )మల్దకల్ (మం) జోగులాంబ గద్వాల (జిల్లా)



# ఐశ్వర్య లక్ష్మిగా పర్ణశాల శ్రీ లక్ష్మీ అమ్మవారు

ప్రజా గొంతుక ప్రతినిధి దుమ్ముగూడెం: భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో ఏడవ రోజు సోమవారం శ్రీ లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు ఇట్టి కుంకుమార్చన లో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. తదుపరి గ్రామంలో గల చిన్నారి విద్యార్థులను ఆలయంలోకి తీసుకోనివచ్చి లక్ష్మీ అమ్మవారి అర్చన చేసి వారికి అమ్మవారి కానుకగా వారి చదువులు సక్రమంగా మంచిగా జరిగే విధంగా ఆశీర్వదిస్తూ వారికి పుస్తకము, పెన్నులు అందించుట జరిగినది. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు , వెంకటాచార్యులు పాల్గొన్నారు... అదేవిధంగా మంగళవారం శ్రీ వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# 3 నెలల పెండింగ్ వేతనాలు...

-వెంటనే ఇవ్వాలి. సిఐటియు డిమాండ్... -ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని... -సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ గారికి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లకు ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసినప్పటికీ జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు విడుదలైన వేతనాలను స్వీపర్ల కుఇంకాలం దజేయలేదన్నారు. ఇదే విషయమై రెండు వారాల క్రితం ప్రజావాణిలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లగ స్వీపర్లకు వెంటనే వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుం టామని చెప్పారని అన్నారు. కానీ ఇప్పటివరకు స్వీపర్లకు వేతనాలు అందలేదని అన్నారు. మూడు నెలల స్వీపర్ల వేతనాలు పెండింగ్లో ఉండటం వల్ల పాఠశాలలను పరిశుభ్రపరచడానికి అవసరమైన మెటీరియల్ ను కూడా కార్మికులే తమ సొంత డబ్బులతో తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో సరస్వతి దేవి అలంకారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనిమిదవ రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు అలంకార దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ దంపతులు ఆలయానికి విచ్చేసి శివునికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర్సింహ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం పోసి, బతుకమ్మలు ఆడి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, గీత, హైమావతి, కల్యాణి ప్రశాంతి, రాజేశ్వరి తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# అంబారానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ప్రజాగొంతుక (మెదక్ సెప్టెంబర్ 29) మెదక్ మండల%శీ% పేరూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా పేరూరు గ్రామంలో అంగరంగ వైభవంగా సద్దులబతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని స్థానిక మహిళలు అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే



సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని స్థానిక మహిళలు తెలిపారు. చిన్న పెద్ద అందరితో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక మహిళలు పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని స్థానిక మహిళలు అన్నారు, బతుకమ్మ తదనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మిత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గమ్మ సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నాతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు పాలకూర్ల మహేష్, బాలరాజు,టి రవి, పాలకూర రమేష్, ఎండి అమీద్, జమల్ పూర్ సాయి, సునీల్, అభి,వంశీ, రవితేజ, పాశం మణిదీప్, ఉత్తేజ్, యశ్వంత్, వికాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ జోగులాంబ దేవి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించిన.

-దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ...-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక)




జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరికి ఆలయం కమీటీ సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలూకా, పట్టణ,మండలాల నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అంబారానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక (మెదక్ సెప్టెంబర్ 29)మెదక్ మండల%శీ% పేరూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా పేరూరు గ్రామంలో అంగరంగ వైభవంగా సద్దులబతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని స్థానిక మహిళలు అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని స్థానిక మహిళలు తెలిపారు. చిన్న పెద్ద అందరితో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక మహిళలు పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని స్థానిక మహిళలు అన్నారు, బతుకమ్మ తదనంతరం రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.





# -రాష్ట్ర మంత్రి గారికి స్వాగతం పలికిన గద్వాల ఎమ్మెల్యే...

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా పర్యటన భాగంగా గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో హెలికాప్టర్ ద్వారా గద్వాల చేరుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖకిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ,అదనపు కలెక్టర్ , మార్కెట్ చైర్మన్ ఆలయ కమిటీ చైర్మన్ గార్లు మంత్రివర్యుల గారి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గారి వెంటనే జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం జడ్పిటిసి స్థానం ఆదివాసీలకే కేటాయించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం జడ్పిటిసి స్థానాన్ని ఆదివాసీల కేటాయించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం లక్ష్మీనగరంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆదివాసి జేఏసీ నాయకులు కొమరం దామోదరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని జడ్పిటిసి స్థానాలను ఆదివాసీలకు కాకుండా ఇతరులకు కేటాయించడం ఆదివాసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి జనాభాను గుర్తించి చర్ల దుమ్ముగూడెం భద్రాచలం జడ్పిటిసి స్థానాలను అర్హులైన ఆదివాసీలకు కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని అవసరమైతే ఆదివాసి గ్రామాలలోఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం వీరభద్రం, పాయం రామారావు, మడకం గణేష్, పాయం నాగమణి, తుర్రం శ్రీను, గణపతిరావు, సున్నం ముత్తయ్య, ముర్రం పుల్లయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





# మిత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గమ్మ సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నాతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు పాలకూర్ల మహేష్, బాలరాజు,టి రవి, పాలకూర రమేష్, ఎండి అమీద్, జమల్ పూర్ సాయి, సునీల్, అభి,వంశీ, రవితేజ, పాశం మణిదీప్, ఉత్తేజ్, యశ్వంత్, వికాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బతుకమ్మను ఆడి పాడగా కవితం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- “ఆనందమానందమాయనే
మా బతుకమ్మను ఆడి పాడగా
చేతులు చేతులు చాపుతూ
చప్పట్లు చప్పట్లు కొడుతూ
సంబరాలన్నీ అంబరాలంటగా
ఆనందమానందమాయనే
మా అందరికీ ఆనందమానందమాయనే%ా
%ప్రకృతిలో ఉన్న నా బతుకమ్మ
జీవితంలో నా బతుకమ్మ
బ్రతుకులోనూ నా బతుకమ్మ
బతుకును బాగు చేసే బతుకమ్మ
నిను దలచి ఆడుతూ పాడుతూ ఉంటే
ఆనందమానందమాయనే
మా బ్రతుకమ్మ పండుగ అందరికీ ఆనందమానందమాయనే
%యాడనో ఉండే బతుకమ్మ
ఏటేటా వచ్చే బతుకమ్మ
మా ఇంటికొచ్చినావమ్మా
వందనామమ్మా వందనామమ్మా బతుకమ్మ
మమ్మల్ని దీవించు ఓ బతుకమ్మ
మనసులో నిన్ను తలుస్తామో ఓ బతుకమ్మ
మా ఇంటి బతుకమ్మ మా ఇంట్లోనే ఉండమ్మా
ఆనందమానందమాయనే
మా అందరికీ ఆనందమానందమాయనే
బతుకమ్మ పండుగనీ మేమంతా ఆటలాడుతూ పాటలు పాడుతుంటి
మా ఊళ్లో వారికే ఆనందమానందమాయనే
మా బ్రతుక్కు బతుకమ్మ ఆధారమాయనే%ా%”
కవి...అమ్మ అనిల్ కుమార్

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ ఘనంగా మహా చండి హెూమం

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 29)సూర్యాపేట: దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ అన్నారు. జిల్లా కేంద్రంలోని 25 వార్డులో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద సోమవారం మహా చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీ హెూమం అనేది పవిత్రమైన శక్తివంతమైన హెూమం అని, జీవితంలో అడ్డంకులు తొలగడానికి శత్రువులపై విజయం సాధించడానికి కోరికలు నెరవేరడానికి శుభప్రదమైందని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి సురేష్, పెండ్యాల మణి కుమార్, నేతి వేణు, శ్రీ రామదాసు ప్రశాంత్, శబరీ, మహేష్, సాయి,నరేష్, పవన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# సద్దుల బతుకమ్మ పండుగ కు సంపుల కవర్ల పంపిణీచేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ద్వారా ఏర్పాటు చేసిన బతుకమ్మ కవర్లను వివిధ కాలనీలకు బస్తీలకు బతుకమ్మ సంపులు ఏర్పాటు చేసి వారికి కవర్లను పంపిణీ చేయడం జరిగింది, కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల ప్రతినిధులను పిలిచి వారందరికీ బతుకమ్మ సంపులకు కవర్లను పంపిణీ చేయడం జరిగింది, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ కూడా దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అందరికీ అడ్వాన్సుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# పాత హౌసింగ్ బోర్డు లోని అయ్యప్ప స్వామి ని దర్శించుకున్న...

–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక)జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డులో గల అయ్యప్ప స్వామి టెంపుల్ లో అయ్యప్ప స్వామి ని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 29)సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను తీరొక్క పూలతో పేర్చి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు. మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ లు గోదాల భారతమ్మ రంగారెడ్డి, పగిళ్ల సుమిల, తంగెళ్ల సంగీత, ఎడ్ల విజయకుమారి, వల్లపు మంజుల, గొట్టెముక్కల సమత, ఉమారాణి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం30 సెప్టెంబర్2025

# ప్రజల శ్రేయస్సు కొరకు బాదినేని దంపతులు



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం జెడ్పిటిసి బరిలో ప్రజల నాయకుడు పేద ప్రజల నేస్తం అందరికీ అందుబాటులో ఉండే రాజకీయం కోసం తను పోగొట్టుకునేది తప్ప సంపాదించింది ఏమీ లేదు అలాంటి నాయకుడే బాదినేని రాజేందర్. ధర్మపురి ఉమ్మడి మండలంలో ఎంపీపీగా జడ్పిటిసిగా పలుమార్లు సేవలు చేసిన వారి కుటుంబం గత ఐదేళ్ల కాలంలో బుగ్గారం ఎంపిటిసి జడ్పిటిసిగా సేవలందించారు ప్రతి ఒక్క కుటుంబానికి దగ్గర ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తీర్చారు తనకు ఆయన ఉన్న పార్టీలో నష్టం జరుగుతున్నప్పటికీ రాజకీయంగా ఎంతో నష్టం జరిగినప్పటికీ ప్రజలే తన శ్రేయస్సు అని పనిచేసిన నాయకుడు బాదినేని ఒక మాట చెప్పాలంటే పార్టీలు వస్తుంటాయి పోతుంటాయి కానీ నాయకుడు ఎప్పుడు ప్రజల దగ్గర ఉండాలి. ఎవరైనా ఏదైనా సమస్య ఉండి తన వద్దకు వెళితే వెంటనే స్పందించి తీర్చే గుణం ఉన్న నాయకుడు బాదినేని రాజేందర్. కుటుంబ నేపథ్యం చూస్తే ఆర్థికంగా ఎంతో సెటిల్ అయినా ఆ కుటుంబం రాజకీయాలతో అవసరం లేదు కానీ ప్రజలకు ఏదో మేలు చేయాలి మన వంతు సహాయం చేయాలి అనే ఉద్దేశంతో రాజకీయాలలోకి రావడం ఇంతవరకు ఓటమి లేదు ప్రతి సందర్భంలో గెలిపే బాదినేనంటే గెలుపుకు కేరాఫ్ అడ్రస్ ఆయనను రాజకీయంగా తొక్కుదాం అనుకున్న ప్రతి నాయకుడు కాలగర్భంలో కలిసిపోయాడు ఇది జగమెరిగిన సత్యం ప్రజలు ఆయనతో ఉన్నారు వర్గపరంగా చూస్తే ఉన్నత వర్గం మున్నూరు కాపు వర్గంలో పుట్టి రాజకీయంగా పలుమార్లు సేవలందించాడు. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కూడా జెడ్పిటిసి స్థానాల్లో ఎంపీపీ స్థానాల్లో పోటీ చేసి ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజలు కూడా ఆహ్వానిస్తున్నారు వారి వర్గమే కాదు మిగిలిన బడుగు బలహీన వర్గాలన్నీ ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి మీరు తప్పక ఎన్నికల్లో నిలబడాలి గెలవాలి ప్రజలకు సేవలు అందించాలి మీలాంటివారు రాజకీయాల్లో ఉండాలి అని పలువురు కోరుతున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పకుండా మీ ఆశీస్సులు ఉంటే మీకు సేవ చేయడానికి నేను ఉంటానని అనడం జరిగింది. ఈ సందర్భానుసారంగా ప్రత్యక్ష రాజకీయాల్లో తన ధర్మపురి బుగ్గారం బరిలో ఉండబోతున్నారు పార్టీ టికెట్లు వ్యవహారాలన్నీ త్వరలో వెళ్ళడవుతాయి ఎన్ని పార్టీలు ఉన్నా ఎన్ని జెండాలు ఉన్నా నాయకుడు ముఖ్యం. నాయకుడు ఎలాంటి వాడు ఎలా సేవ చేస్తాడు ఎలా స్పందిస్తాడు అనేది మీకు తెలిసిందే మీ అనుభవంలో ఉన్నది కాబట్టి మరోసారి ఆశీర్వదించి నన్ను ముందుకు నడుపుతారని ఆశిస్తున్నాను. ప్రార్థిస్తున్నాను మీ బాదినేని సదా ప్రజాసేవలో.





## ఘనంగా మహాచండీయాగం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని భగత్ సింగ్ నగర్ రెండవ రోడ్డు నందు నిర్వహించిన మహచండియాగం లో కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొని సోమవారం మహా చండీ యాగం నిర్వహించారు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని యాగం నిర్వహించారు. అమ్మవారి 17వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రతిష్ఠించి కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. నేటి అమ్మవారి ప్రతిరూపం మహచండి అవతారం నిర్వహించారు. కాలనీ యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సరస్వతి పూజ నిర్వహించి పిల్లలకు అమ్మవారి కృప కల్గి ఉన్నత చదువులు వర్ధిల్లాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్, నిమ్మల వెంకన్న, గంజి సంతోష్, టీచర్ మధుసూదన్, టీచర్ లింగయ్య, రమేష్, సునీత, హేమలత, లక్ష్మి, రేణుక, పద్మ, పాల్గొన్నారు.

## తైక్వాండో క్రీడల పోటీలు



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 14,17 బాల బాలికల తైక్వాండో క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి చౌటుప్పల్ కి చెందిన సాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ కి చెందిన 29 మంది విద్యార్థులు ఈ యొక్క ఛాంపియన్షిప్ లో పాల్గొనగా 29 మంది విద్యార్థులు పథకాలు సాధించడం జరిగింది అలాగే గెలుపొందిన బాల బాలికలు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది

## ఘనంగా శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు...





మనోహరాబాద్ 29 సెప్టెంబర్ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలోని శ్రీ బంగారమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు భవాని మాలధారులు తెలిపారు. ఈ నవరాత్రులలో భాగంగా దుర్గమ్మను రోజుకో రూపంలో పూజిస్తున్నామని వారన్నారు. దసరా నవరాత్రుల్లో మూలా నక్షత్రం వచ్చిన రోజున అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి పూజిస్తామన్నారు.ఈ రోజున పిల్లలు సరస్వతీ దేవి మంత్రాలు చదవడం, అమ్మవారిని పూజించడం, పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేయడం వల్ల పిల్లలు చదువు, ఆటలు, ఉద్యోగాల్లో బాగా రాణిస్తారని వారు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపట్టిన వారికి అలాగే ప్రతి రోజు దర్శించుకుంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దేవాలయ ఆవరణలో ప్రతి రోజు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.





## విశ్వవిజేతచికితకు ఎమ్మెల్సీ కొమురయ్య సన్మానం

– చికితకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్–21 విభాగం ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి,వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా కు చెందిన క్రీడాకారిణి తనిపర్తి చికిత,బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేసిన చికితను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు.ఆర్చరీ పోటీల్లో చికిత ప్రదర్శించిన అసాధారణమైన ప్రతిభ,అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి దేశానికి,తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం,కృషి,పట్టుదలకు నిదర్శనమని,ఈ విజయం దేశం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్సీ కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, చికితకు లక్ష రూపాయలను ఆర్థికసాయంగా అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను కూడా అభినందించిన ఎమ్మెల్సీ,చికిత మహిళలందరికీ రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన... జిల్లా కలెక్టర్







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100% జరిగేలా చూడాలని అన్నారు.ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన గోదారి



వెంకటాపురం సెప్టెంబర్ (29) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : గోదావరి వరదతగ్గుముఖం పట్టినట్టే మళ్లీ ఉధృతి పెరగడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ములుగు జిల్లా వాజేడు మండలం లోని చంద్రుపట్ల, చెరుకూరు, ధర్మారం, అయ్యవారిపేట పరిసరాల ఆయకట్టులో దాదాపు 200 ఎకరాలకు పైగా మిర్చి తోటలు నీట మునిగిపోయాయి.వేలాది రూపాయలు పెట్టి బడులతో వేసిన మిర్చి పంటలు వరదలతో తరచూ నష్ట పోతుండటంతో మొక్కలన్నీ వాడిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల టేకులగూడెం వద్ద రేగుమాకు వంతెనపై వరద నీరు రావడంతో తెలంగాణ– ఛత్తీస్గఢ్ రాకపోకలు నిలిచిపోయాయి. ఒకరోజు వరద తగ్గినా, ఆదివారం ఉదయం నుండి మళ్లీ గోదావరి ఉధృతి పెరిగి, ఎన్హెచ్ 163 జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. అలాగే వెంకటాపురం సమీపం పరిధిలోని దానవైపేట, మరికల వద్ద గోదావరి ప్రవాహం పాయ నుండి ఉప్పొంగి లంకల మీదుగా ప్రవహిస్తోంది. దీంతో మోటర్లు, లేదర్ పైపులు, మల్చింగ్ షీట్లు వరద నీటితో కొట్టుకుపోతాయేమోనని మిర్చి రైతులు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఇసుక మాఫియా ర్యాంపులు గోదావరి పాయ వద్ద 20 అడుగుల ఎత్తైన ఇసుక తిన్నెలను లారీల్లో తరలించడంతో, ఇప్పుడు స్వల్ప వరదకే గోదావరి పాయలోకి ఉప్పొంగుతోందని రైతులు ఆరోపిస్తు న్నారు. ఆగస్టు నుండి ఇప్పటివరకు ఏడు సార్లు గోదావరి పాయకు నిండు ప్రవాహం రావడం వల్ల మిర్చి సాగు పనులు పూర్తిగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం, మరిగూడెం, వాడగూడెం, బెస్త గూడెం, చొక్కాల ఉప్పెడు, పాలెం, పాత్రాపురం ప్రాంతాల్లో సుమారు పది వేల ఎకరాలకు పైగా మిర్చి, వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతాంగం గోదావరి వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. వెంకటాపురం–భద్రాచలం ప్రధాన రహదారిపై అనేక చోట్ల వరద నీరు చొచ్చుకురావడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.

## అంగన్వాడి పిల్లలకు పౌష్టికారాన్ని అందించాలి

మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరపున బడి మానేసిన విద్యార్థిని విద్యార్థులకు తిరిగి విద్యను అభ్యసించే విధంగా తోడ్పాటు అందిస్తాం.మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఏఈ నర్సిములు గౌడ్.కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): అంగన్వాడి సెంటర్లో వివిధ గ్రామాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లతో పౌష్టికార విధి విధానాల గురించి అంగన్వాడీ టీచర్లు చిన్నారులను తన సొంత పిల్లలుగా భావించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఒక సరైన మార్గంమని మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ నర్సిములు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు వివిధ పనులలకు వెళ్లిన అంగన్వాడీలో నిత్యం వారి బాహువులు చూసుకునే విధంగా తీర్చిదిద్దడానికి వర్షాలు చాలా ఎక్కువగా పడటం వల్ల పిల్లలకు ఆరోగ్యవంతమైన పౌష్టికారాన్ని అందించాలని అన్నారు.మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరపున బడి మానేసిన విద్యార్థిని విద్యార్థులకు తిరిగి విద్యను అభ్యసించే విధంగా తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు.పిల్లల తల్లిదండ్రులకు సెలవు దినాలలో కూడా ఎక్కడ తిరుగుకుండా వారి యొక్క చదువుపై శ్రద్ధ పాటించే విధంగా సహకరించడం జరుగుతుంది.కాబట్టి అంగన్వాడీ అంటే ప్రథమం కాబట్టి మనమందరం మమేకమై నిరుపేద పిల్లలపై పూర్తి సహాయ సహకారాలు అందించడానికి మేమందరం ఉన్నామని అంగన్వాడి టీచర్లకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అనసూయ,వివిధ గ్రామాల టీచర్లు, ఎల్ ఎస్సి.నర్సింలు పాల్గొనడం జరిగింది.



### శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది...అమ్మవారి

## ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 29 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్,తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షులు విఠల్, సీనియర్ నాయకులు సుమన్, విజయ్, మధు, సాయి, త్రినాథ్, శివ, ఈశ్వర్, దినేష్, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చౌదరి, సంతోష్, రాములు నాయక్, భక్తులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ...రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. 2 విడతలలో స్థానిక సంస్థల,2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, డిసిపి కరుణాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కోరపల్లి లో గంగమ్మ ఒడికి గౌరమ్మ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ సోమవారం నాడు కోరపల్లి గ్రామంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే దైవంగా కొలిచే అరుదైన ఈ పండుగలో పిల్లలు పెద్దలు వయసుతో సంబంధం లేకుండా పాల్గొన్నారు తంగేడు గునుగు కట్ల చేమంతి బంతి మల్లె ముళ్ళ మొగలి సీత జడ కలువ సంపెంగ తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయ బద్ధంగా గౌరమ్మను పూజిస్తూ తెలంగాణఆడబిడ్డలు అందరూ అందంగా ముస్తాబై పట్టు చీరలు ధరించి గౌరమ్మను తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే పాటలు పాడి పూజలు చేసారు ఆడపడుచులందరూ బతుకమ్మ చుట్టూ చేరి కోలాటాలు వేసి ఆటపాటలు నుత్యాలతో రంగురంగుల పువ్వులతో సందడిగా జరుపుకున్నారు గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు గౌరమ్మకు తయారుచేసిన నైవేద్యాన్ని ప్రసాదంగా తీసుకువచ్చి మహిళలు అందరూ పంచుకున్నారు



# దేవి నవరాత్రులకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29 ( ప్రజా గొంతుక )దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శోభాయమానంగా జరుగుతున్న దుర్గామాత పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఆయన 128, 129, 130 డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్, సూరారం తెలుగు తల్లి నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.భక్తులతో కలిసి అర్చనలు చేసి శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీర్వాదం అందరికీ లభించాలని ఆకాంక్షించారు.ప్రతి మండపంలో స్థానిక భక్తులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొనగా బొంగునూరి కిషోర్ రెడ్డి వారితో కలసి భక్తిశ్రద్ధలతో దర్శనాలు చేశారు. పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "దేవి శరన్నవరాత్రులు మన సమాజానికి ఐకమత్యం, శక్తి స్ఫూర్తి ఇచ్చే పండుగని అమ్మవారి ఆశీస్సులతో సమాజం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ కావాలి గణేష్, నరసింహ రెడ్డి, శ్రీశైలం యాదవ్, గజ్జ జగన్ ముదిరాజ్, మహేష్ కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 29 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్ ఆదిత్య ఫార్చ్యూన్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొమిరిశెట్టి సాయిబాబా ను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు




శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 29 (ప్రజాగొంతుక) : రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలిపిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ మేరకు ఆయనను అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "తమ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సౌకర్యాన్ని కల్పించారు. దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని, ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జ్ సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నియోపోలిస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డూరం అని అన్నారు. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1ఉద్యోగి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.



# రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆసిస్సులు ప్రజలందరిపై ఉండాలి

ముజాహిద్ పూర్ లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రత్యేక పూజల్లో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటని,విజయదశమి లేదా దసరా పేరుతో జరుపుకునే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించడం ప్రత్యేకత అని తెలిపారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని సూచించారు. దక్షిణాయనంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండా బాలకృష్ణ,జిల్లెల్ల చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వేముల రాములు,సంజీవ్,దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మేరా దేశ్ పహలే ప్రదర్శన ఏర్పాట్లు పరిశీలించిన

# మంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకత్వం

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 29 (ప్రజాగొంతుక) : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకుని సేవా పక్షం లో భాగంగా సోమవారం సాయంత్రం 5. గంటలకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరగబోయే "మేరా దేశ్ పహలే %-% ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ"ప్రత్యేక ప్రదర్శన ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు తెలియని స్ఫూర్తిదాయకమైన విశేషాలు ఈ ప్రదర్శనలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మోదీజీ జీవనయాత్రను తెలుసుకోవాలని" పిలుపునిచ్చారు.



# మీలా వంశీ స్వాతి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

33వ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :మీలా వంశీ స్వాతి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో33వ వార్డులో సోమవారం గణేష్ చౌరస్తాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సంబరాలను తీరొక్క పూలతో పేర్చి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు.మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారం పద్మ, కోట సావిత్రి,చల్లా భారతి, మీలా స్వాతి, విజయ,విమల, సుభాషిని అమ్మ బిందు,లక్ష్మి,తేజస్విని,పద్మ లీల, మమత, కవిత, లక్ష్మీ,అనూష, పావని, లక్ష్మమ్మ,భద్రమ్మ,స్వాతి,దుర్గ. మంజుల, రమ, రేణుక. లక్ష్మి. స్వప్న, సత్యవతి, సరిత, చంద్రకళ, స్రవంతి,విమలమ్మ,పద్మ.మ, శ్రీధవి, సూర్యకాల, కలకోటి అనిత.మౌనిక. స్వరూప. వినంత.దండ రవి, బ్రాహ్మ చారి,కోలు సత్యనారాయణ. శ్రీధర్. విక్రము, నర్సన్న,చామకురి రవి,గూడూరు రవి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం30 సెప్టెంబర్2025



# శ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 29 (ప్రజాగొంతుక): పటాన్చెరులోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన దేవి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రారధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కార్పొరేటర్ సపన్న దేవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, లింగ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, రవీంద్ర చారీ, రాజు, అజ్జు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..










పూల పరిమళంతో, పాటల మాధుర్యంతో, నవ్వుల సందడి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా లోని అన్ని గ్రామాలు సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు ఇంటింటి తోటల నుంచి పూలను ఏరుకొని, పసుపు, కుంకుమలతో రంగురంగుల బతుకమ్మలను అలంకరించి గ్రామ దేవతల దగ్గర ఒకచోట చేరారు. కోలాటాలతో గ్రామాలు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. చిన్నా, పెద్దా, యువతులు, బాలికలు అందరూ ఒకే చోట చేరి సద్దుల బతుకమ్మను చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, తాళాలు మోగిస్తూ సంతోషంగా ఆడిపాడారు.స్థానిక మహిళలు మాట్లాడుతూ,, ఎక్కడైనా దేవుళ్లకు పూలు సమర్పిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం మాత్రం తెలంగాణలోనే ఉంది. ఇది మన సంస్కృతికి ప్రత్యేకత, మన ఆత్మీయతకు ప్రతీక అని గర్వంగా పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ కుటుంబ బంధాలను మరింత బలపరచడంతో పాటు సాంప్రదాయ విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలు ఆడిన ప్రతిచోటా ఆనందం ఉరకలెత్తింది. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు, ముద్దుగుమ్మలు కోలాటాలు ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. పల్లె వాతావరణం మొత్తం పూల పరిమళంతో, పాటల మాధుర్యంతో, నవ్వుల సందడితో నిండిపోయింది. బతుకమ్మ చుట్టూ ఆడిన ఆటలు, పాడిన పాటలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా నిలిచాయి.మహిళలు మాట్లాడుతూ,, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నం. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. పర్యావరణానుకూలమైన పూలతో జరుపుకునే ఈ ఉత్సవం మన సంప్రదాయ ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. చివరగా రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామ చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేసి, సంప్రదాయ వంటకాలతో పండుగను ముగించారు. ప్రతి ఇంటా ఉత్సాహం, ప్రతి వీధి ఆనందం, ప్రతి మనసులో ఐక్యత వెల్లివిరిసిన ఈ సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.

# వినాయక స్టీల్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్



ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై మల్లారెడ్డి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో వినాయక స్టీల్ ప్లాంట్ ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభించారు ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై మల్లారెడ్డి ఎస్ఐ దుర్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధు మిత్రులు పాల్గొన్నారు



# లింగ నిర్ధారణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి చర్యలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 29 /కొత్తగూడెం: జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డి.ఎం.అండ్.హెచ్.ఓ) స్పష్టం చేశారు. డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన ఈ రోజు జరిగిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలను వెల్లడించారు.సమావేశంలో మాట్లాడిన డి.ఎం.అండ్.హెచ్.ఓ., జిల్లాలో లింగ నిర్ధారణ చట్టాన్ని మరింతగా బలపరిచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా, అల్ట్రాసౌండ్ యంత్రాలను అనుమతి లేకుండా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించకూడదని కేంద్రాలకు గట్టిగా హెచ్చరించారు.నిబంధనల ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:కేవలం ఫారం-%దీ (ఖీశీతీఎ-దీ%) లో నమోదు అయిన వైద్యులకు మాత్రమే అల్ట్రాసౌండ్ ప్రక్రియలు నిర్వహించే అనుమతి ఉంటుందని, ఇతరులు అలాంటి ప్రక్రియలు నిర్వహిస్తే వారిపై లింగ నిర్ధారణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎం.అండ్.హెచ్.ఓ. స్పష్టం చేశారు. అలాగే, అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు తప్పనిసరిగా అవసరమైన రికార్డులను నిర్వహించాలని పేర్కొన్నారు.ఫిర్యాదుల కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్:ఈ చట్టం అమలులో ప్రజల భాగస్వామ్యం కోసం చట్టానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్: 7675039167ను ప్రారంభించినట్టు డి.ఎం.అండ్.హెచ్.ఓ. తెలిపారు. ప్రజలు ఈ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను పంపవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డా. ముకంరేశ్వరరావు, డా. అనూష, డా. పుల్లారెడ్డి, డా. తేజస్వి, ఎండి. ఫైజ్ మొహియుద్దిన్, చి. శ్రీనివాస్, రామదేవి మరియు పరంగైనీ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

## అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో

. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో...- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గద్వాల టౌన్ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో 8వ రోజు సరస్వతి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్యామలదేవి అలంకారంలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మ వారు దర్శనం ఇస్తోంది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు మరియు చైర్మన్ ఆలూరు బిలకంటి.రాము ప్రధాన కార్యదర్శి నరహరి.శ్రీనివాసులు కోశాధికారి పత్తి.రత్నాకర్ మరియు అన్ని సంఘాల సభ్యులు గద్వాల్ ఆర్యవైశ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారులకుపలకలు,లాకెట్లుపంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో జరుగుతున్న దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు జక్కుల సాగర్ సుమారు 150 మందికి పలకలు, లాకెట్లు అందించారు. చిన్నారులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని వేద పండితులు వెంకటకృష్ణ ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో భవాని స్వాములు, నాయకులు, విజేత స్పోర్ట్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# మునుగోడు నియోజకవర్గం అన్ని గ్రామాలలో వార్డు రిజర్వేషన్ ను మళ్ళీ ప్రక్షాళన చేయండి.




తగరం సుభాష్ చంద్రబోస్ బహుజన్ సమాజ్ పార్టీ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) మండలంలోని అన్ని గ్రామాలలో వార్డు రిజర్వేషన్ ప్రక్రియ మళ్ళీ ప్రక్షాళన చేసి రిజర్వేషన్ ప్రకటించాలి. ఎందుకంటే గ్రామాలలో ఉన్న వార్డులలో ఎస్సి జనాభా ఉన్న ఓటర్ల వార్డులో జనరల్ రిజర్వేషన్, పూర్తిగా రెడ్డి జనాభా ఉన్న వార్డులో ఎస్సి రిజర్వేషన్ ప్రకటించారు, దీనిని గమనించి ఒక్కసారి ప్రక్షాళన చేసి ఎస్సి జనాభా ఓటర్లు ఉన్న వార్డులో ఎస్సి రిజర్వేషన్, బిసి జనాభా ఉన్న వార్డులో బిసి రిజర్వేషన్, కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చౌటుప్పల్ ఆర్ డి ఓ కు మరియు ఎమ్ పి డి ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కత్తుల పరమేష్, మస్కు ఉదయ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



# రామాలయంలో ఔట్సోర్సింగ్ శ్యామ్ కు వసుధ ఫౌండేషన్ఆర్థికసహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్నటువంటి శ్యామ్ అనే వ్యక్తి యొక్క కుటుంబానికి ఆసరాగా వసుధ ఫౌండేషన్ పదివేల రూపాయల చెక్కు అందజేత.రామాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగంలో పనిచేస్తున్నటువంటి శ్యామ్ అనే వ్యక్తి యొక్క సతీమణి నవ్య శ్రీ పాల్వంచ వెళ్తున్న సమయంలో యాక్సిడెంట్ కాగా వసుధ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ శ్రీనివాసరాజు ద్వారా విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆ కుటుంబానికి ఆసరాగా పదివేల రూపాయలను ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు.ఈ పదివేల రూపాయల చెక్కును భద్రాచలం రామాలయ్య ఈవో దామోదర్ చేతుల మీదుగా శ్యామ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.దీనిలో భాగంగా రామాలయం ఈవో దామోదర్ మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు చేస్తున్న సేవలను అభినందించారు



# పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ మన బతుకమ్మ అని,ఆ తల్లి అందరినీ చల్లగా చూడాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి శ్రీమతి నీలిమ అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోకల జమున,మాజీ కౌన్సిలర్స్ బండ పద్మ,డాక్టర్ సుధా,వాంకుడోత్ అనిత , పెర్నే స్వరూప,గుర్రం భూలక్ష్మి ,జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి,వడ్లకొండ మాజీ సర్పంచ్ బొల్లం శారద,పెంబర్తి మాజీ ఉపసర్పంచ్ చిన్నబోయిన రేఖ, మరియు పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఆడపడుచులు అందరికి సద్దుల బతుకమ్మ,ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29 : మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ బతుకమ్మ పండుగలో చివరి రోజు మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పెద్ద పళ్ళెంలో పేర్చి, పూజలు చేసి, ఆటపాటలతో గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ పండుగతో బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి. “సద్దులు” అంటే నైవేద్యంగా పెట్టే ధాన్యాలు, పప్పులు. అందుకే సద్దుల బతుకమ్మ అంటారు. సద్దుల బతుకమ్మ విశిష్టత పండుగ ముగింపు: ఇది 9 రోజుల బతుకమ్మ ఉత్సవాల ముగింపు రోజు.ఆరాధన: మహిళలు గౌరమ్మను ఆరాధిస్తారు.సమూహ జీవనం: ఇది సమాజంలో ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబిస్తుంది.నైవేద్యాలు బతుకమ్మకు వివిధ రకాల ధాన్యాలు, పప్పులు, బెల్లంతో చేసిన సద్దులు నివేదన చేస్తారు.ఇతర వివరాలుతోరణాలు బతుకమ్మకు రంగురంగుల పూలు, గునుగు పూలు, తంగేడు, గుమ్మడి ఆకులు ఉపయోగిస్తారు.కుల, మత , జాతి, వర్ణ , వర్గ బేధాలు లేకుండా అందరూ కలిసి సంతోషంగా, ఆహ్లాదంగా జరుపుకునే బతుకమ్మ పండుగ.

# సద్దుల బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక న్యూస్ 29 09 2025**





మెదక్ జిల్లా వెల్దుర్తిమండలంలోని పలు గ్రామాలు సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు ఇంటింటి తోటల నుంచి పూలను ఏరుకొని, పసుపు, కుంకుమలతో రంగురంగుల బతుకమ్మలను అలంకరించి గ్రామ దేవతల దగ్గర ఒకచోట చేరారు. కోలాటాలతో గ్రామాలు పండుగ వాతావరణంలో మునిగిపోయాయి. చిన్నా, పెద్దా, యువతులు, బాలికలు అందరూ ఒకే చోట చేరి సద్దుల బతుకమ్మను చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, తాళాలు మోగిస్తూ సంతోషంగా ఆడిపాడారు.స్థానిక మహిళలు మాట్లాడుతూ,, ఎక్కడైనా దేవుళ్లకు పూలు సమర్పిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం మాత్రం తెలంగాణలోనే ఉంది. ఇది మన సంస్కృతికి ప్రత్యేకత, మన ఆత్మీయతకు ప్రతీక అని గర్వంగా పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ కుటుంబ బంధాలను మరింత బలపరచడంతో పాటు సాంప్రదాయ విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలు ఆడిన ప్రతిచోటా ఆనందం ఉరకలెత్తింది. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు, ముద్దుగుమ్మలు కోలాటాలు ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. పల్లె వాతావరణం మొత్తం పూల పరిమళంతో, పాటల మాధుర్యంతో, నవ్వుల సందడితో నిండిపోయింది. బతుకమ్మ చుట్టూ ఆడిన ఆటలు, పాడిన పాటలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా నిలిచాయి.మహిళలు మాట్లాడుతూ,, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నం. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. పర్యావరణానుకూలమైన పూలతో జరుపుకునే ఈ ఉత్సవం మన సంప్రదాయ ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. చివరగా రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామ చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేసి, సంప్రదాయ వంటకాలతో పండుగను ముగించారు. ప్రతి ఇంటా ఉత్సాహం, ప్రతి వీధి ఆనందం, ప్రతి మనసులో ఐక్యత వెల్లివిరిసిన ఈ సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.

# జర్నలిస్ట్ కుటుంబానికి లక్ష చెక్కును అందించిన మీడియా అకాడమీ




ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్ కోదాడ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ పడిశల రఘు మృతి చెందడంతో అతని సతీమణి పడిశల మౌనికకు మీడియా అకాడమీ నుంచి రూ.1 లక్ష రూపాయల సహాయం ను మంత్రి సీతక్క, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐఅండ్ పిఆర్ కమీషనర్ ప్రియాంకల, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ దాస్ మాతంగిల చేతుల మీదుగా చెక్కును అందజేశారు.

# దుప్పల్లి లో సద్దుల బతుకమ్మ వేడుకలు

బొమ్మగాని మంగమ్మ ఆధ్వర్యంలో వలిగొండ ప్రజా గొంతుక తెలంగాణ ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళకాంగ్రెస్ పార్టీ దుప్పల్లి గ్రామ శాఖ అధ్యక్షురాలు బొమ్మగాని మంగమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు రంగురంగుల పూలతో ఆడబిడ్డల సందడి తెలంగాణ సంప్రదాయం ప్రతిబింబించే విధంగా గ్రామ మహిళలతో కలిసి రంగురంగుల పూలతో పేర్చి చుట్టూ పాటలు పాడుతూ ఆనందంగా ఆడారు తెలంగాణ ప్రత్యేకతను చాటే ఈ పండుగలో మహిళలు సంప్రదాయ దుస్తులు పాల్గొని ఉత్సవాన్ని ఆట పాటలతో బతుకమ్మ పాటతో గ్రామా మహిళలు సందడి చేశారు ..



# రాష్ట్ర ఉత్తమ వినూత్న ఉపాధ్యాయ అవార్డు పొందిన కందగట్ల గణేష్




ప్రజా గొంతుకు ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 29) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన గణేష్ కందగట్లకి జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ వారు ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో మై గేట్ సీఈవో అనీష్ ఆంటోనీ అందజేశారు. గణేష్ జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలం, వెల్ది ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నట్లు తెలియజేశారు.తను మొదట ప్రైవేట్ అధ్యాపకునిగా కొనసాగి 2014లో ప్రభుత్వ సర్వీసులోకి వచ్చినట్లు చెప్పారు. ఉపాధ్యాయుడు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పాలన్నారు. ఉపాధ్యాయుడు తన సబ్జెక్టును ప్రేమతో విద్యార్థులకు బోధిస్తే వారు కూడా అంతే ప్రేమతో సబ్జెక్టును నేర్చుకుంటారని అన్నారు. అవార్డుని తన తల్లిదండ్రులకు,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సహోధ్యాపకులకు మరియు విద్యార్థులకి అంకితమిస్తున్నానన్నారు.






# ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక: 20వేల రూపాయలతో సౌండ్ సిస్టం అందజేసిన “బిజెపి మండల నాయకుడు మేక సుధర్మ.”

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:27:: మద్దూరు న్యూస్:: సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ సందర్భంగా, మద్దూరు మండల, గాగిళ్ళాపుర్ గ్రామ ఎస్సీ కాలనీ ఆడబిడ్డలకు, తన వంతు కానుకగా 20,000(ఇరవై వేల రూపాయల) విలువ గల సౌండ్ సిస్టం ను, “బిజెపి మద్దూరు మండల సీనియర్ నాయకులు మేక సుధర్మ” అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ఆడబిడ్డలు మాట్లాడుతూ, అడగగానే కాదనకుండా వెంటనే స్పందించి, బతుకమ్మ వేడుకలు ఆట పాటలతో జరుపుకోవడానికి మాకు సౌండ్ సిస్టం ని అందజేసినటువంటి మేక సుధర్మ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సాయంత్రం సమయాన గ్రామంలో ప్రధాన చౌరస్తాలో డా,బి,ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బతుకమ్మలు పెట్టి, అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ పెద్ద చెరువులో నిమర్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి భారతవ్వ, శ్యామల, సుజాత కవిత, ప్రసన్న, లతన్య, బాలమణి, అనూష, పూజ, స్వీటీ, మౌనిక, జ్యోతి, ధానమ్మ, వెంకటలక్ష్మి, కవల్య, ఆధ్య, మోక్ష, మరియు కాలనీ ఆడపపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# గుడెల్లి సృజన డీఎస్పీగా నియామకం

– రామగిరి మండలానికి గర్వకారణం ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగిరి మండల పన్నూరు గ్రామం ప్రతిభావంతురాలైన గుడెల్లి సృజన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి ఎస్ పి ఎస్ సి) గ్రూప్–1 పరీక్షల్లో 35వ ర్యాంకు సాధించి, డీఎస్పీగా నియామక పత్రం స్వీకరించడం గ్రామానికి, మండలానికి గర్వకారణమైంది. సింగరేణి కార్మికుడు గుడెల్లి రాజేశం రాణి, దంపతుల కూతురు సృజన, కఠిన శ్రమతో తన ప్రతిభను నిరూపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్పీగా నియామక పత్రాన్ని అందుకున్నారు. సృజన విజయాన్ని పురస్కరించుకొని, మాజీ జెడ్పిటిసి మేదరవేన శారద కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్, చిందం రమేష్, విజ్జగిరి భూమన్న, చేలుకల జోహార్ తో పాటు పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, స్థానిక యువతకు సృజన ఆదర్శంగా నిలిచింది. విద్య, కృషి, పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సృజన విజయగాథ మరోసారి నిరూపించింది. గుడెల్లి సృజన డీఎస్పీగా నియమితులవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# ఉమేష్ చండిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐ క్యాంపు,మెడికల్ క్యాంపు




ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు ఓల్డ్ బోయిన్పల్లి గవర్నమెంట్ హైస్కూల్లో ఉమేష్ చండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో. మెడికల్ క్యాంప్ , ఐ క్యంప్ కార్పొరేటర్ బద్దం నరసింహ యాదవ్ అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ సందన వేణి మహేంద్రనాథ్ యాదవ్ ల ఆధ్వర్యంలో పుష్పగిరి హాస్పిటల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఈరోజు ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 766 మంది నిరుపేదలు హాజరు కాగా 261 మందికి ఉచిత ఆపరేషన్ చేయించుట జరుగుతుంది 505 మందికి ఫ్రైడే రోజున ఎమ్మెమ్మార్ గార్డెన్స్ లో ఉచిత కంటి అద్దాలు ఇచ్చుట కార్యక్రమం ఉంటుంది ఈ కార్యక్రమం కార్పొరేటర్ బద్దం నరసింహన్న యాదవ్, సందెనవేని మహేంద్ర యాదవ్ ,హాస్పిటల్ డాక్టర్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ విజయవంతం చేసిన లోకల్ నాయకుల కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు డాక్టర్ ప్రదీప్, ఉమెన్ చండీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కేరళ మోహన్ ,టీ స్ షిప్స్ అండ్ గోట్ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ,,ఎంకే రాజేష్ రాజు యాదవ్, శివ కుమార్ , బొందు నరసింహ యాదవ్ , సాంబమూర్తి నాయకులు పాల్గొన్నారు

# తల్లితన కృషికి తగిన ప్రతిఫలం విజయాన్ని సాధించిన వెంకటేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జూలపల్లి మండల కేంద్రానికి చెందిన దేవసాని వెంకటేష్ గ్రూప్స్‌కి కృషి, పట్టుదలతో ప్రిపేర్ అయ్యి మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని అందుకోవడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా వెంకటేష్‌తో పాటు ఆయన తల్లి దేవసాని లక్ష్మిని ప్రత్యేకంగా సన్మానించారు. వెంకటేష్ విజయాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సత్కార కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ మాట్లాడుతూ,, వెంకటేష్ కష్టపడి చదివి, పట్టుదలతో ఉద్యోగం సాధించడం జూలపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చింది. ఈ విజయానికి ఆయన తల్లి దేవసాని లక్ష్మి వెన్నుదన్నుగా నిలిచిన తీరూ ప్రశంసనీయమని, ఆమె త్యాగానికి తగ్గ ప్రతిఫలం దక్కిందని” తెలిపారు. తల్లి కృషిని గుర్తిస్తూ ఆమెను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొలగాని సతీష్, కోదూరు మహేష్, మేర శ్రీనివాస్, నాడెం శ్రీధర్, బండి రాజిరెడ్డి, సాంబారి ఆంజనేయులు, మల్లెత్తుల కనుకయ్య, దీకొండ ఆంజనేయులు, సిరిపురం సత్యం, జంగం మహేష్, అమరగాని శ్రీను, అమరగాని శ్రీకాంత్, వేంసాని కొంరయ్య, ధరణి శ్రీను, కోదూరు ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, కోదూరు సత్యం తదితరులు పాల్గొని వెంకటేష్‌కు అభినందనలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం30 సెప్టెంబర్2025

# జ్యోతిర్లింగాలను దర్శించుకున్న మండల నాయకులు....



మనోహరాబాద్ 29 సెప్టెంబర్. శివుని పవిత్ర క్షేత్రాలైన జ్యోతిర్లింగాలను మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల నాయకులు దర్శించుకున్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాంకాళేశ్వర్ దేవాలయం,ఉజ్జయిని నగరంలోని నర్మదా నది ఒడ్డున మాంధాత ప్రాంతంలో వెలిసిన ఓంకారేశ్వర్,మమకాలేశ్వర్ జ్యోతిర్లింగాలను సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. జ్యోతిర్లింగ దేవాలయాలను సందర్శించే ఎవరైనా ఖచ్చితంగా మోక్షం, జ్ఞానం పొందుతారని వారు తెలిపారు.శివుని నిజమైన ఆశీర్వాదాలను పొందడానికి జీవితంలో కనీసం ఒక్కసారైనా సందర్శించాలన్నారు.రాష్ట సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్,బిజెపి రాష్ట్ర నాయకులు టేకులపల్లి రాంరెడ్డి,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు బాషబోయిన చంద్ర శేఖర్ ముదిరాజ్,సింగిరెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆలయంలో మహా అన్న ప్రసాద వితరణ



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలో పెంబర్తి గ్రామంలో కొలువై ఉన్న దుర్గామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న ప్రసాద వితరణ దాతలు ఆవుల రాజిరెడ్డి శోభారాణి దంపతులు,వారి కుమారుడు కోడలు ఆవుల ప్రదీప్ రెడ్డి-శివరంజని,కుమారుడు ఆవుల ప్రశాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో వెయ్యి మందికి మహా అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా దాతలను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మహోత్తర కార్యక్రమానికి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల ప్రశాంత్ రెడ్డి టీం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అమ్మవారికిఅభిషేకము కుంకుమ పూజ చండీ హెూమం



ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ టీచర్స్ కాలనీలోని వేచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో దసరామహోత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తూ మూలా నక్షత్రం కావున సరస్వతి దేవిగా భక్తులకి దర్శనమిచ్చిన అమ్మవారు అమ్మవారి మూలవిరాటికి పంచామృతములతో అభిషేకం చేసిన పవన్ అయ్యవారు శిష్యుడు అఖిల్ అయ్యవారు ఆధ్వర్యంలో అమ్మవారు రజిత కవచముతో వెలిగిపోతూ భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు అభిషేకము కుంకుమ పూజ చండీ హెూమం సాయంత్రం వేళ ప్రతిరోజు పల్లకి సేవ నిర్వహిస్తున్న పురోహితులు తీర్థ ప్రసాదాల వినియోగం.ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ చైర్మన్ సోమ లక్ష్మమ్మ సరస్వతి కమిటీ సభ్యులు మరియు టీచర్స్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి టీచర్స్ కాలనీ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గౌరమ్మ



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ సోమవారం నాడు గొల్లపల్లి మండలం పలు గ్రామాల్లో అత్యంత వైభవోపేతంగా జరిగింది ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే దైవంగా కొలిచే అరుదైన ఈ పండుగలో పిల్లలు పెద్దలు వయసుతో సంబంధం లేకుండా పాల్గొన్నారు తంగేడు గునుగు కట్ల చేమంతి బంతి మల్లె ముళ్ళ మొగలి సీత జడ కలువ సంపెంగ తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయ బద్దంగా గౌరమ్మను పూజిస్తూ తెలంగాణఆడబిడ్డలు అందరూ అందంగా ముస్తాబై పట్టు చీరలు ధరించి గౌరమ్మను తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే పాటలు పాడి పూజలు చేసారు ఆడపడుచులందరూ బతుకమ్మ చుట్టూ చేరి కోలాటాలు వేసి ఆటపాటలు నుత్యాలతో రంగురంగుల పువ్వులతో సందడిగా జరుపుకున్నారు గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు గౌరమ్మకు తయారుచేసిన నైవేద్యాన్ని ప్రసాదంగా తీసుకువచ్చి మహిళలు అందరూ పంచుకున్నారు



# శివపల్లిలో బతుకమ్మ సాంప్రదాయ వైభవం

– ఎమ్మెల్యే విజయరమణ కుటుంబంతో ప్రత్యేక వేడుకలు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఆడపడుచుల అట్టహాసమైన బతుకమ్మ పండుగలో ఎలిగేడు మండలంలోని శివపల్లిలో ప్రత్యేక వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, వారి సతీమణి పావని మరియు కుమారుడు గోపికృష్ణ రావు స్వగ్రామంలో బతుకమ్మను ఎత్తుకొని పండుగకు చక్కటి ప్రారంభం నిచ్చారు. ఈ సందర్భంలో తమ కుటుంబ సభ్యుల, గ్రామస్తుల ఉత్సాహభరిత హాజరుతో పూల అలంకరణ, చీరలలో అందాల ప్రదర్శన, ఆటలు, పాటలు మరియు సంప్రదాయ నృత్యాల ద్వారా బతుకమ్మ వేడుకలను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఈ విధమైన సాంప్రదాయ పరిరక్షణకు ఎమ్మెల్యే కుటుంబం చూపిన ప్రేరణలో ప్రతీ ఆడపడుచు భాగస్వామి కావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. శివపల్లి లోని ఈ ప్రత్యేక వేడుక, గ్రామ పండుగలకు స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచింది.




# కాసాలలో ఘనంగా సద్దులబతుకమ్మ వేడుకలు..

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 29// హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.మహిళలు ఉదయం నుండి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి సాప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో బతుకమ్మ పండుగను కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సంప్రదాయ విలువలను కాపాడే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.ఎక్కడైనా పూలతో దేవుళ్ళను పూజిస్తారు,కాని తెలంగాణలో పూలనుపూజించే సంప్రదాయ సంస్కృతి ఉందని పేర్కొన్నారు.కేవలం తెలంగాణలోనే కాకుండా ఈ సంస్కృతి ఇతర దేశాల్లో కూడా కోన సాగుతుందన్నారు. బతుకమ్మ పండుగను గ్రామంలో చిన్న,పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరం కలసి బతుకమ్మ ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సద్దుల బతుకమ్మలను కాసాల గ్రామంలోని పెద్దచెరువులో నిమజ్జనం చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ



ప్రజా గొంతుక ప్రతినిధి :హన్మకొండ (సెప్టెంబర్ 29) /హన్మకొండ హంటర్ రోడ్డు లోని గౌడ హాస్టల్ ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా కో-ఆర్డినేటర్ తీగల జీవన్ మాట్లాడుతూ భరత మాత ముద్దుబిడ్డ తొలి తెలుగు చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర ప్రపంచ ప్రసిద్ధి గాంచిందన్నారు.సామాజిక న్యాయం, స్వాభిమానంసమానత్వం కోసం పాపన్న గౌడ్ పోరాడిన యోధుడన్నారు.తెలాంగాణకె తిరుగుబాటు నేర్పిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.గౌడ జాతి గర్వకారకుడైన తెలంగాణా బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి తో గౌడ కులస్తులందరు రాజకీయలకు అతీతంగా ఐక్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని జీవన్ గౌడ్ పిలిపు నిచ్చారు.ఈకార్యక్రమంలో గోపా పౌండర్ అధ్యక్షులు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్, డా. బైరి లక్ష్మి నారాయణ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, చిర్ర రాజు గౌడ్, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, బండారి జనార్ధన్ గౌడ్, కూనూర్ రంజిత్ గౌడ్, జూలూరి రంజిత్ గౌడ్, మార్క రవి గౌడ్, మాచర్ల శరత్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, ఏసీపి. కె. నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల సందడితో మెరిసిన ధర్మసాగర్ సద్దులబతుకమ్మవేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ చెరువు వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, ఆడపిల్లలు సంప్రదాయ దుస్తుల్లో హర్షోత్సాహాలతో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీకగా నిలిచే ఈ పండుగలో పిండివంటలు, ఆకుకూరలు, వేపాకులు, పంచధాన్యాలతో పూజలు నిర్వహించారు.బతుకమ్మ పాటలతో గ్రామమంతా సందడి కాగా, స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాలు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు



# గాగిల్లాపుర్ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:29:: మద్దూరు న్యూస్::తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) సోమవారం మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!! అంటూ మద్దూరు మండలంలోని, గాగిల్లాపుర్ గ్రామం మారుమోగింది. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం సమయాన ప్రధాన కూడలి వద్ద ముగ్గులు వేసి బతుకమ్మలు పెట్టి, ఏర్పాటు చేసిన డీజే సౌండ్ పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు. వేదపండితులతో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం గాగిల్లాపుర్ గ్రామ పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# పాపన్నపేట మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



ప్రజాగొంతుక పాపన్నపేట సెప్టెంబర్ 29 ) పాపన్నపేట మండల ప్రజలకు,అధికారులకు అనాధికారులకు మహిళ సోదరీ సోదరీమణులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, సద్దాం హుస్సేన్ పాపన్నపేట, ఎంఎ బీఈడీ.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శ్రీసరస్వతిదేవిగాదర్శనమిచ్చినగాయత్రిఅమ్మవారు..

ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలోఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళసోదరీమణులువిశ్వావసునామసంవత్సర దేవీ శరన్నవ రాత్రిఉత్సవాలలోభాగంగా(ఎనిమిదవ) రోజు గాయత్రిదేవిఅమ్మవారినీవిశేషఅలంకరణతో శ్రీ సరస్వతిదేవిగా,ఘనంగాఅలంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా, అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు,హెూమాలు జరిపించారు.

చిన్నపిల్లలకిఅక్షరాభ్యాసం కూడా చేయించడం జరిగినది.ఆర్యవైశ్యసోదరీమణులు పెద్దఎత్తున శ్రీవాసవిఅమ్మవారికి,ఒడిబియ్యంసమర్పించడం జరిగింది.పూజారులునవీనస్వామి,లక్ష్మణస్వామిచేతులమీదుగాశ్రీవాసవిమాతానుఘనంగాఅలంకరించడం జరిగింది.పూజానంతరంపూజారికౌశల్,శర్మచేతులమీదుగా మహా మంగళహారతి ఇచ్చిభక్తులకుతీర్థ,ప్రసాదవితరణలుచేసిఅనంతరం,అన్నదానకార్యక్రమంఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

# ఉషన్నపల్లి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్ మేడిద రవీందర్ రెడ్డి తెలంగాణ సాంప్రదాయాలకు అతీతంగా పూలను పూజించి పకృతిని ఆరాధించి పసుపు ముద్దను చేసి నిన్ను మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండు అయిన పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల సద్దుల బతుకమ్మ పండుగ మండలంలోని అన్ని గ్రామాలమహిళలు ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు నిర్వహించారు తెలంగాణలో అతి ముఖ్యమైన పండుగలలో దసరా పండుగ ఎంతో ప్రాముఖ్యత చెందినది గత కొన్ని తరాల నుండి మహిళలు రకరకాల పూలు సమకూర్చి బతుకమ్మను అందంగా పేర్చి ఊరు ఊరంతా ప్రధాన కుడళ్ళలో ఒకే దగ్గరికి బతుకమ్మలను చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లతో మరియు కోలాటాలతో చూపరులను కనువిందు చేసే విధంగా ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు పూర్వపు మహిళలను వివరణ అడగగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయల్లో సద్దుల బతుకమ్మ పండుగ ప్రత్యేకమైన స్థానం ఎందుకంటే పూలతో అలంకరించిన బతుకమ్మ కుటుంబ ఐక్యత సంతోషం ఆధ్యాత్మిక ఆనందానికి ప్రతీక భక్తితో పూజించే ప్రతిక్షణం మన హృదయాలను ప్రేమ శాంతి సానుకూల శక్తితో నింపుతోంది పండుగ సంతోషం పూల సుగంధం ఉల్లాస భరిత సన్నివేశం ప్రతి ఇంటిలో ఆనందం ఆరోగ్యం సంపద సౌభాగ్యం ఐక్యతను తెలియజేస్తుంది అని అన్నారు







# అంబారానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్యర్యంలో సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని స్థానిక మహిళలు అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నమని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని స్థానిక మహిళలు తెలిపారు. చిన్న పెద్ద అందరితో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక మహిళలు పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని స్థానిక మహిళలు అన్నారు, బతుకమ్మ తదనంతరం గౌరమ్మ ను గంగమ్మ ఒడికి చేర్చారు





# దుర్గ మాత చల్లని చూపు అందరి మీద ఉండాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దుర్గ మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని సామాజికవేత్త, యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు.శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందు వాహిని యూత్ అసోసియేషన్, ఈగల్ బాయ్స్, పెద్దమ్మ గడ్డ కురుమ సంఘం బచ్చన్నపేట వారు నిర్వహించిన అమ్మవారి మండపల వద్ద సహకరించిన దాత యువ నాయకులు జిల్లా సందీప్ ని పలు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రత్యేక మొక్కలు చెల్లించారు. యువతకు ఎప్పుడు సహకారం ఉంటుందని తెలియజేశారు.





# స్థానిక ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలంలో జరగనున్న ఎంపిటిసి ,జెడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉందని,నాయకులను ,కార్యకర్తలను కలుపుకొని, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలకు పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్నికలు ఏదైనా గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీదే అని దిమా వ్యక్తం చేశారు

# బోనమెత్తిన .. మైనంపల్లి శివాని

ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 29)వనదుర్గమ్మ తల్లి కీ బోనాలు,శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజలతో ఏడుపాయలలో సందడి నెలకొంది. సోమవారం వనదుర్గా క్షేత్రంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సతీమణి శివాని అమ్మవారికి బోనం సమర్పించారు. రాజగోపురం,గోకుల్ షెడ్ లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. అర్చకులు వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. వనదుర్గమ్మ సరస్వతి మాతగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ఈవో చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

